


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## అనంతపురం
## శ్రీ సత్యసాయి

బుధవారం, 23 జూలై 2025

పేజీలు 16




ఏడాది తర్వాత భిన్నంగా వ్యవహార శైలి

విజయవాడ కేంద్రంగా సత్యకుమార్‌తో భేటి తర్వాత పెనుమార్పులు

# పాలనలో పదును పెట్టిన పరిటాల



- టిడిపి శ్రేణులు ఇనుమడించిన ఉత్సాహం
- బిజెపిలో కొందరి స్పీడ్‌కు కళ్లెం?
- కలిసి వస్తే ప్రజల కోసం పనిచేయడానికి సై అంటున్న తెలుగు తమ్ముళ్లు
- సుపరిపాలన తొలిఅడుగులో రాష్ట్రంలోనే టాప్ 5గా నిలిచిన ధర్మవరం

ధర్మవరంలో పాలనాపరంగా తనదైన శైలిలో ముద్ర వేయడానికి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ బదులు పెట్టినట్లు ఇటీవల జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే అవుననే సమాధానం వస్తోంది. సాధారణ ఎన్నికల ముందు ఎమ్మెల్యే టికెట్ ఆశించి చివరికి కూటమిలో భాగంగా ఎక్కడో ఉన్న సత్య కుమార్ యాదవ్ కేటాయించినప్పటికీ ఆయన విజయం కోసం పరిటాల శ్రీరామ్, టిడిపి శ్రేణులు కష్టపడ్డారు. అటు కూటమి ప్రభుత్వంతో పాటు ఇటు సత్య కుమార్ యాదవ్ గెలిచిన తర్వాత అనతి కాలంలో ధర్మవరం కూటమిలో విభేదాలు తలెత్తాయి. పైకి మాట్లాడుతున్నట్లు నటిస్తున్న లోపల మాత్రం ఒకరిపై ఒకరు విషం కక్కే పరిస్థితికి చేరుకోవడం జరిగింది. అయితే టిడిపి క్యాడర్ మాత్రం బహిరంగంగా విమర్శలు గుప్పిస్తూనే వస్తున్నారు.

02

శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్



డ్రోన్లతో నిఘా వేసి మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా

## అంకిత భావంతో పని చేయండి

### జిల్లా ఎస్పీ జగదీష్

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** డ్రోన్లు వినియోగించి మహిళల్ని వేధించే అకతాయిల ఆగడాలపై నిఘా ఉంచండి జిల్లాలోని శక్తి టీమ్స్ కు డ్రోన్ల వినియోగంపై ఒకరోజు శిక్షణ.. టెక్నాలజీ వినియోగించి మెరుగైన సేవలు అందించా లని సూచనలు మహిళలపై వేధింపులు, అఘాయిత్యాలు జరుగకుండా ఉండాలంటే ఏమి చేయాలో దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ. శక్తి టీమ్స్ వినియోగించే 28 టూవీలర్లను జెండా ఊపి ప్రారంభించి విధులపై దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ. అత్యవసర సమయాల్లో మహిళల రక్షణ కొరకు ఏర్పాటుచేసిన శక్తి యాప్ వాట్సాప్ నంబర్

మిగతా 3లో



గుంతలు బాబోయ్..

## గుంతలు!

### వంతెన మీద ప్రయాణం వాహనదారులకు వణుకు

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** గుంతలు బాబోయ్ గుంతలు అంటూ కొత్త పెన్నా వంతెన పై ప్రయాణం వాహనదారుల కు వణుకు పుట్టిస్తుంది. వంతెనలో ఏర్పడ్డ గుంతలు చూసి వాహనదారులు విసిగిపోతున్నారు.పట్టణానికి పక్కనే ఉన్న వంతెన ను అధికారులు పర్యవేక్షించకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ఆశ్చర్యపోతున్నారు. అత్యవసరంగా వాహనదారుడు వెళుతున్న సమయంలో వంతెనలో గుంతలు చూసి ఒక్కసారిగా బ్రేక్ వేయాల్సిందే. వెనకాల ఉన్న ద్విచక్ర వాహనదారుడు అయితే ఆ సమయంలో క్రింద పడాల్సిందే, మరి పెద్ద వాహనాలు

మిగతా 2లో




శ్రీ సత్యసాయి బాబా జయంతి ఏర్పాట్లు

## అక్టోబర్ 15కు పూర్తి చేయాలి..

స్పెషల్ చీఫ్ సెక్రటరీ , టూరిజం, కల్చర్ అజయ్ జైన్..

**శ్రీ సత్యసాయి జిల్లా. మేజర్ న్యూస్ :**

శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలని అధికారులను స్పెషల్ చీఫ్ సెక్రటరీ , టూరిజం, కల్చర్ అజయ్ జైన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల నిర్వహణ సందర్భంగా ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తో కలసి ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, టూరిజం, కల్చర్ అజయ్ జైన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్ జైన్ మాట్లాడుతూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందన్నారు. రాష్ట్రం గర్వపడే విధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, రోజుకు కనీసం

మిగతా 2లో



## అనధికార లేఔట్లపై అహుడా చర్యలు

### ఓ ఐదు లేఔట్లలో రాళ్లు తొలగింపు..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం హిందూ పురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అక్రమ లేఔట్లపై అహుడ చైర్మన్ టీసి వరుణ్, జాయింట్ కలెక్టర్/ వైస్ చైర్మన్ శివ్ నారాయణ శర్మ ఐఏఎస్ ఆదేశాల మేరకు వరస చర్యల్లో భాగంగా మరోసారి ఉక్కు పాదం మోపారు. ఈ నేపథ్యంలోనే గోవిందపల్లి, వడియంపేట గ్రామ పంచాయతీల

02





# గుంతలు బాబోయ్.. గుంతలు!

▸▸ మొదటి పేజీ తరువాయి

అయితే ప్రమాదం జరగాల్సిందే. తాడిపత్రి నుండి బళ్లారి బైపాస్ కు అనుసంధానంగా ఉన్న ఈ పెన్నా వంతెన పై వేల సంఖ్యలో వాహనాల ప్రయాణం జరుగుతుంది. వంతెన పై మరమ్మత్తులు ఎప్పుడు చూసిన అధికారులు తూతూ మంత్రంగానే నిర్వహిస్తున్నారు.వంతెన పై ఉన్న గుంతలకు శాశ్వత పరిష్కారం చూపాలని, వాహనదారులకు ప్రయాణం సౌకర్యవంతంగా సాగే విధంగా అధికారులు బాధ్యత తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# బదిలీపై వెళ్లిన గ్రామ సచివాలయ ఉద్యోగస్తులకు సన్మాన సభ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అంకంపల్లి గ్రామ సచివాలయ పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉద్యోగస్తులకు మంగళవారం సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎం. నరేంద్ర చౌదరి టి. పవన్, శ్రీనివాసులు, ఈశ్వర్ పాల్గొని అగ్రికల్చర్ అసిస్టెంట్ మనోజ్, ఏఎన్ఎం దీప, మహిళా పోలీస్ మారుతి కుమారి, వెల్ఫేర్ అసిస్టెంట్ అమ్రిన వెటర్నరీ అధికారి మారుతిలకు పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగస్తులుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వారి పరిధిలోని సమస్యలను తీరుస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని, ఇలాగే మీరు బదులైన చోటు కూడా ప్రజల సమస్యలు తీరుస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు.

# విత్తన శుద్ధితోనే వేరు పురుగు ఉధృతి నివారణ సాధ్యం

## మూలగిరిపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వేరుశనగ పంటలో వేరు పురుగు ఉధృతి అధికంగా ఉందని, దీనిని నివారణకు క్లోరో పైరిపాస్ అనే మందును 6 ఎం. ఎల్ ఒక కేజీ విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేస్తే పురుగు నివారణ అరికట్టవచ్చని ఉరవకొండ ఏ డి ఏ సత్యనారాయణ, ఏవో రామకృష్ణుడు తెలిపారు. మంగళవారం మండలంలోని మూలగిరిపల్లెలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు జాతీయ విత్తనోత్పత్తి పథకం కింద రాయలసీమ ఉత్పత్తి సంఘం ఆధ్వర్యంలో వేరుశెనగ విత్తనాన్ని తీసుకున్న రైతులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామ రైతులు సాగుచేసిన వేరుశనగ పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట చుట్టూ జొన్న, సద్ద, మొక్కజొన్న లాంటి రక్షణ పంటలను వేసుకోవాలని సూచించారు. వేరుశనగ పొలంలో అక్కడక్కడ పంగల కర్రలు నాటితే పక్షులు దాని పైన వాలి పురుగులను తిని పంటలను కాపాడుతుందని అవగాహన కల్పించారు. తిక్క ఆకు, మచ్చ తెగులు, బూజు తెగులు నివారణకు సాఫ్ 2 ఎం ఎల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని చెప్పారు. పంటల బీమా చెల్లించేందుకు ఈ నెల 31 తేదీ వరకు గడువు పెంచినట్లు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇన్సూరెన్స్ ప్రతినిధి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి వెంకటనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకురాలు హేమ, ఎంపీఈవో శ్యామల, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పాలనలో పదును పెట్టిన పరిటాల

▸▸ మొదటి పేజీ తరువాయి

తమ నిర్ణయాలకు భిన్నంగా వివరించడమే కాకుండా సత్య కుమార్ ఓటమి కోసం సాయశక్తులా పని చేయడమే కాకుండా, ఖర్చుకు సైత వెనుకాడని వైసిపి వారిని ప్రభుత్వం ఏర్పాటు తర్వాత బిజెపి లోకి చేర్చుకోవడం పట్ల టిడిపి జీర్ణించుకోలేకపోతోంది. చివరికి సాధారణ ప్రజలు కూడా ధర్మవరంలో ప్రభుత్వం ఎక్కడ ఉందంటూ ప్రశ్నించే స్థాయికి వచ్చేశారు. ప్రధానంగా బిజెపి టిడిపి పార్టీలు ఎవరికి వారే యమునా తీరేగా వ్యవహరిస్తూ వచ్చారు. టిడిపి వారు ఏ కార్యాలయానికి వెళ్లినా పనులు జరగకుండా బిజెపి ఆపుతోందన్న విమర్శలు టిడిపి వర్గాలు బహిరంగంగా తమ ఆవేదనను వెలబుచ్చుతూ వచ్చారు. అవకాశం దొరికినప్పుడల్లా పార్టీ అధిష్టానానికి సాక్షాలతో సహా ఫిర్యాదులు చేసినట్టు తెలుస్తోంది. ఏది ఏమైనా ఏడాది తర్వాత పాలనలో పరిటాల శ్రీరామ్ పట్టు బిగించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు తాజాగా జరుగుతున్న పరిణామాలే కీలకంగా మారుతున్నాయి.

## విజయవాడ కేంద్రంగా పెనుమార్పులే కారణమా....

ఉమ్మడి జిల్లాలో 14 అసెంబ్లీ స్థానాలు ఉండగా అన్ని స్థానాలను కూటమి ప్రభుత్వమే గెలుపొందింది. ఇందులో ధర్మవరం అసెంబ్లీని బిజెపికి కేటాయించగా పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో టిడిపి కేడరంతా రేయింబళు ్ళ కష్టపడి సత్య కుమార్ గెలుపులో కీలకపాత్ర పోషించారనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఎక్కడో ప్రొద్దుటూరు ప్రాంతానికి చెందిన వ్యక్తి ఏమి తెలియని ధర్మవరానికి కేటాయించడం కేవలం 39 రోజుల్లోనే విజయం సాధించారంటే వాటి వెనుక కూటమి నాయకులు ఎంత కష్టపడి ఉంటారో చెప్పకనే తెలుస్తోంది. సత్యకుమార్ గెలవడమే కాకుండా మంత్రి పదవి సైతం దక్కించుకోవడంతో ధర్మవరం రూపురేఖలు మారుతాయని ఆశించిన ప్రజలకు ఇటు తెలుగు తమ్ముళ్లకు ఆశ భంగమే ఎదురైంది. తమ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవరించడమే కాకుండా టిడిపిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న విమర్శలు టిడిపి క్యాడర్ నుంచి వ్యక్తం అవుతున్నాయి. అప్పటినుంచి వారి మధ్య సఖ్యత లేకపోగా ఒకరికొకరు బహిరంగంగా విమర్శలు వ్యక్తం చేసుకునే పరిస్థితి ఏర్పడింది. అవకాశం వచ్చినప్పుడు టిడిపి నాయకులు అధిష్టానానికి ఫిర్యాదులు చేయడం ఇక్కడ టిడిపి క్యాడర్ కూడా ఏమి చేయలేక మిన్నకడిపోయే పరిస్థితి ఏర్పడింది. కష్టపడి గెలిపిస్తే మమ్మల్ని మోసం చేస్తారా? వచ్చే మున్సిపల్ ఎన్నికలలో మా తడాఖా ఏంటో చూపిస్తాను అంటూ టిడిపి నాయకులు బహిరంగంగా విమర్శలు చేయడం మొదలుపెట్టారు. దీంతో టిడిపి , బిజెపి అధిష్టాన వర్గాలు కూడా మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలిపించి అక్కడ సఖ్యతకు కృషి చేయాలని పేర్కొన్నట్టు తెలుస్తోంది. దీంతో 20 రోజుల క్రితం మంత్రి సత్య కుమార్ యాదవ్ స్వయంగా పరిటాల శ్రీరామ్ తో పాటు పలువురు ప్రధాన టిడిపి నాయకులను విజయవాడ కు పిలిపించి చర్చలు జరిపారు. ఇకనుంచి ఐక్యంగా ముందుకెళ్దామని అంతేకాకుండా ఏ కార్యక్రమం చేపట్టిన కూటమిలోని ముగ్గురు సంతకాలతో పనిచేద్దామని పేర్కొన్నట్టు తెలిసింది. ధర్మవరం అభివృద్ధి కోసం చురుగ్గా పనిచేయాలని పరిటాల శ్రీరామ్ కు మంత్రి విస్పష్టంగా పేర్కొన్నట్లు తెలుస్తోంది.

## ప్రజలకు అండగా పాలనలో పదును పెట్టిన శ్రీరామ్...

ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచేందుకు పరిటాల శ్రీరామ్ తనదైన శైలిలో నడు%శీ% బిగించారు. ఇప్పటివరకు పాలనలో అంటీ ముట్టినట్టుగా వ్యవహరించిన పరిటాల శ్రీరామ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో బేటి తర్వాత ప్రజల సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. అంతేకాకుండా సత్య కుమార్ యాదవ్ చేపట్టిన మూడు రోజుల పాదయాత్ర సంపూర్ణ మద్దతు పలకడమే కాకుండా టిడిపి శ్రేణులంతా పాదయాత్ర పాల్గొని విజయవంతం చేయడంలో పరిటాల శ్రీరామ్ ప్రత్యేక కృషి చేశారని కూటమి వర్గాలే పేర్కొన్నాయి. దీంతో బుధవారం హౌసింగ్ రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పాదయాత్ర, సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో వచ్చిన ఫిర్యాదులు సమస్యలపై పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. దీంతో బిజెపిలో కొందరు స్పీడ్ కు కళ్లెం వేసినట్లయింది.

## సుపరిపాలన తొలి అడుగు రాష్ట్రంలో ఐదో స్థానం....

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టడంలో రాష్ట్రంలోనే ధర్మవరం ఐదో స్థానంలో నిలవగా సత్య సాయి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. ఇందు ప్రధాన కారణం విజయవాడ భేటీ తర్వాత టిడిపి నాయకుల్లో ఉత్సాహం రెట్టించింది. దీంతో అధిష్టానం చేపట్టిన కార్యక్రమాన్ని మొదటి వరుసలో నిలవాలని భావించిన టిడిపి శ్రేణులు అందుకు తగ్గట్టుగా పనిచేసే పరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని అనతి కాలంలోనే పూర్తి చేయడానికి కంకణ బదులుగా పనిచేశారు. ప్రజల కోసం వారి క్షేమం కోసం బిజెపి జనసేన పార్టీలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని టిడిపి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే కొందరు మాత్రం మా మధ్య ఐక్యత శాశ్వతంగా ఉంటుందా అన్న అనుమానాలు ఇంకా మాలో నుంచి పోలేదంటూ వ్యక్తం చేసే పరిస్థితి కూడా లేకపోలేదు. స్థానిక ఎన్నికలు వరకు కలిసి ఉంటూ అవి అయిపోగానే మంత్రి కూడా తమను తొక్కేస్తారనే అనుమానాలు కూడా కొందరిలో నెలకొంది. ఏది ఏమైనా ప్రస్తుతం టిడిపి బిజెపి ఐక్యంగా కలిసిపోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ సత్య సాయి బాబా జయంతి ఏర్పాట్లు అక్టోబర్ 15 కు పూర్తి చేయాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

10,000 మంది, ముఖ్యమైన రోజుల్లో గరిష్ఠంగా 60,000 నుండి 70,000 మందివరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఈ మేరకు ఒకేసారి గరిష్టాంగ ఎంత మంది భక్తులు రానున్నారో అంచనా వేసి అవసరమైన వసతులు కల్పించే దిశగా కార్యాచరణ రూపొందించాలన్నారు. భక్తులు స్థానికంగా, ఉమ్మడి జిల్లాలు, మన రాష్ట్రం నుండే కాకుండా బెంగళూరు, హైదరాబాద్ వంటి ఇతర నగరాల నుంచీ, దేశ, విదేశాల నుండి కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఇందుకు తగ్గట్లు రవాణా ఏర్పాట్లు, వసతుల కల్పన ముమ్మరంగా చేయాలన్నారు. నాటికే పూర్తవ్వాలని ,అన్ని శాఖలూ తగిన ముందుచూపుతో పథకాలు చేపట్టి, సెప్టెంబర్ 30 నాటికి కనీసం 90 శాతం పనులను పూర్తిచేయాలన్నారు. అనంతరం మిగిలిన పనులు చివరి వారంలోపు పూర్తిచేయాలన్నారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, శానిటేషన్, మొబైల్ టాయిలెట్లు, వీధిదీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలపై చర్యలు తీసుకోవాలన్నారు. పర్యావరణం పరిశుభ్రంగా ఉండేలా డస్ట్ బిన్లు, వ్యర్థాల నిర్వహణ, డ్రైనేజ్ వ్యవస్థలు కూడా సమర్థవంతం గా ఏర్పాటు చేయాలన్నారు. వీటితో పాటు ఫుడ్ కౌంటర్లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, అదనపు సిబ్బంది నియామకం కూడా ముందుగానే పరిగణనలోకి తీసుకుని కేటాయించుకోవాలన్నారు.రవాణా దృష్ట్యా, బెంగళూరు నుంచి పుట్టపర్తికి వచ్చే రోడ్డు మార్గాలను గుంతలు లేకుండా అభివృద్ధి చేయాలని, ముఖ్యంగా పెనుకొండ – కొత్త చెరువు మార్గం, బ్రాహ్మణపల్లి %–% ఏనుముల పల్లి మార్గాలను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేయాలన్నారు. ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ ఉండేలా ఇంటర్నల్ రింగ్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని,ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పార్కింగ్ సౌకర్యాలు తగినంతగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి బాబా జయంతి కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే సమీక్షలు జరిపి అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. సెక్యూరిటీ ప్లాన్‌ను సమగ్రంగా సిద్ధం చేస్తామన్నారు. భక్తుల రాకపోకలు, ముఖ్య ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, పటిష్ఠమైన పహారా ఏర్పాట్లపై స్పష్టమైన కార్యాచరణ రూపొందిస్తామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో అన్ని చర్యలు తీసుకుని ఈ ఉత్సవాలు దిగ్విజయం చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ భద్రత పరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, అత్యవసర వాహనంతో పాటు సిసిటివి కెమెరాలు, బాడీ ఓన్ కెమెరాలు, డాగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. కమ్యూనికేషన్ కోసం రిపీటర్ స్టేషన్, పార్కింగ్ ప్రాంతాల్లో కెమెరాలు, సైన్‌బోర్డులు అమార్చుతామని, సెంట్రల్ కమాండ్ కంట్రోల్ నుండి క్విక్ రియాక్షన్ టీమ్‌లు క్షణక్షణం పర్యవేక్షణలో ఉంటాయని తెలిపారు.

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం ఎంతో సంతోషకరమన్నారు.పుట్టపర్తి పట్టణ సుందరీకరణతో పాటు ఇతర అభివృద్ధి పనుల కోసం రూ.105 కోట్లు అంచనా వ్యయంతో డీపీఆర్‌ను ప్రభుత్వంకు పంపించినట్టు తెలిపారు. జయంతి వేడుకల నేపథ్యంలో అవసరమైన కార్యక్రమాలన్నింటికీ విస్తృత ప్రణాళికతో ముందుకు సాగనున్నట్లు పేర్కొన్నారు.

అంతకు ముందు శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడుకల నిర్వహణకు జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలపై జేసి అభిషేక్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ట్రస్టు సభ్యులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనధికార లేఔట్లపై అహుడా చర్యలు

▸▸ మొదటి పేజీ తరువాయి



పరిధిలో అనధికారికంగా వేసిన లేఔట్లను మంగళవారం అహుడా ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, జేపీఓ హరీష్ చౌదరి, ప్లానింగ్ సెక్రటరీలు మరియు సంబంధిత పంచాయతీ కార్యదర్శులతో కలిసి తనిఖీ చేశారు. గోవిందపల్లి గ్రామంలో 78, 145, 165 పార్ట్ సర్వే నంబర్లు, అదేవిధంగా వడియం పేట గ్రామపంచాయతీ పొడి రాళ్ల గ్రామంలో 295, 279, 84, 85, 87 పార్ట్ సర్వే నంబర్లలో అనధికారికంగా వేసిన లేఔట్లలో రాళ్లను తొలగించారు. సంబంధిత యజమానులు తక్షణమే అహుడ అనుమతులు తీసుకొని పక్షంలో తదుపరి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# శివ శంకర్ ప్రసాద్ ఇక లేరు

### ఆకస్మిక మృతి తీరని లోటు

### జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ





**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఎప్పుడూ నవ్వుతూ ప్రభుత్వ విధులే దైవంగా భావించి అందరితో కలిసి మెలిసి తిరిగే శివ శంకర్ ప్రసాద్ ఇక లేరు. జిల్లా గ్రంథాలయ సంస్థలో సీనియర్ అసిస్టెంట్ గా శివ శంకర్ ప్రసాద్ చేసిన సేవలను ఆ సంస్థ ఉద్యోగులు గుర్తు చేసుకుంటూ ఆయన ఆకస్మిక మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ పార్థవదేహానికి నివాళులర్పించారు. అనంతపురము జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యాలయము లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న శివశంకర్ ప్రసాద్ మంగళవారం ఆకస్మిక మృతి చెందారు. జిల్లా గ్రంథాలయ సంస్థలో సీనియర్ అసిస్టెంట్ గా శివ శంకర్ ప్రసాద్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ జిల్లా గ్రంథాలయ ఉద్యోగులు, శివ శంకర్ ప్రసాద్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసి ఆయన పాతదేహానికి నివాళులర్పించారు. మంగళవారం తెల్లవారుఝామున అనంతపురం లో ప్రైవేట్ ఆసు పత్రి నందు చికిత్స పొందుతూ మరణించారు.

ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ మాట్లాడుతూ శివశంకర్ ప్రసాద్ వృత్తి పట్ల అంకితభావం తో పనిచేసేవాడని అయన సేవలను కొనియాడారు. డిప్యూటీ లైబ్రరియన్ పి. కమ్మన్న మాట్లాడుతూ శివశంకర్ ప్రసాద్ కేవలం ఉద్యోగిగానే కాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం నందు అనేక సంవత్సరాలు రాష్ట్ర నాయకునిగా ఉండి విశేష సేవలు అందించడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై. ప్రతాప్ రెడ్డి, రవికుమార్ నాయుడు, హెచ్ రామాంజినేయులు, హెచ్ శ్రీనివాసులు మొదలగు వారు శివ శంకర్ ప్రసాద్ యొక్క సేవలను స్మరించారు. ఉద్యోగులు గోవిందు, విజయభాస్కర్,ఎమ్ శ్రీపతి, రామాంజినమ్మ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రోన్లతో నిఘా వేసి మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా అంకితభావంతో పని చేయండి

▸▸ మొదటి పేజీ తరువాయి

7993485111 ను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి జిల్లా ఎస్పీ .జగదీష్ . డ్రోన్లతో నిఘా వేసి మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా అంకితభావంతో పని చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. జిల్లాలోని శక్తి టీమ్స్ కు డ్రోన్ల వినియోగంపై మంగళవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మహిళలపై వేధింపులు, అఘాయిత్యాలు జరుగకుండా ఉండాలంటే ఏమి చేయాలో ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ముందుగా...మహిళలు, చిన్నారుల భద్రతే లక్ష్యంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శక్తి టీమ్స్, వారు వినియోగించనున్న 28 ద్విచక్ర వాహనాలను జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రంలో మహిళలపై ఎటువంటి దాడులు, అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్' ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు. శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, పార్కులు, రద్దీ ప్రదేశాలు, కాలేజీలు, షాపింగ్ మాల్స్, ఆర్టీసీ బస్టాండ్లు, ముఖ్య కూడళ్లలో నిఘా ఉంచాలన్నారు. ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా విధులు నిర్వహించి నేరాల శాతాన్ని తగ్గించాలని, మహిళలపై వేధింపులు, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అసాంఘిక శక్తులను చట్ట ప్రకారం శిక్ష పడేలా చూడాలన్నారు. మహిళలకు, చిన్నారులకు ఆపదలో మేమున్నామంటూ ఓ వైపు ధైర్యాన్నిస్తూ..అరాచక శక్తుల ఆట కట్టించాలన్నారు. మహిళా వివక్ష, హింస, లైంగిక వేధింపులకు సమాజంలో స్థానం లేదన్నారు. నేరాల కు అడ్డుకట్ట వేసేలా ప్రభావవంతంగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

జిల్లా హెడ్ క్వార్టర్స్ లో రెండు బృందాలు, అనంతపురం అర్బన్ సబ్ డివిజన్ –1, అనంతపురం రూరల్ సబ్ డివిజన్ –1, తాడిపత్రి సబ్ డివిజన్ –1, గుంతకల్లు సబ్ డివిజన్ –1 , కళ్యాణదుర్గం సబ్ డివిజన్ –1 చొప్పున సబ్ డివిజన్లలో విధులు నిర్వర్తిస్తారన్నారు. ఆపద సమయంలో శక్తి యాప్ నకు వచ్చే ఎస్.ఓ.ఎస్.కాల్స్, డయల్ 112/100 , 181, 1098, 1930 కాల్స్ తో సంఘటన స్థలంకు ఈ టీమ్స్ వెళ్తాయన్నారు. కాల్స్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు తక్షణమే అప్రమత్తమై వేగవంతంగా సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యలను పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పట్టుబడ్డ అసాంఘిక శక్తులను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారికి తదుపరి చర్యలకై అప్పగించాలన్నారు. మహిళలకు రక్షణగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించేలా శక్తి టీములకు జిల్లా ఎస్.పి గారు పలు సూచనలు చేశారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ ఏవిధంగా పని చేస్తుందన్న విషయాన్ని మహిళలకు వివరించేలా టీమ్స్ కృషిచేయాలన్నారు.

**శక్తి యాప్ పనిచేసే విధానం :** ఒన్ టచ్ **SOS** బటన్– వెంటనే పోలీసులను అలర్ట్ చేసి సహాయం అందిస్తుంది. **Shake Trigger/Hand Gesture SoS-** యాప్ ఓపెన్ చేయకుండానే **SOS** అలర్ట్ పంపించవచ్చు. లైవ్ ట్రాకింగ్ అండ్ ఎవిడెన్స్ షేరింగ్ కాలర్ లొకేషన్, 10 సెకన్ల ఆడియో, వీడియో కంట్రోల్ రూమ్ కి పంపబడుతుంది తద్వారా పోలీసు అధికారులు తక్షణమే స్పందించి వేగవంతంగా చర్యలు తీసుకుంటారు.

**ముఖ్యమైన ఫీచర్లు:** ఫిర్యాదు నమోదు, తప్పిపోయిన పిల్లల గురించి రిపోర్టు చేయడం, అక్రమ కార్యకలాపాలపై రిపోర్టు చేయడం, నైట్ షెల్టర్స్, భద్రతతో కూడిన ప్రయాణం, పోలీసు అధికారుల వివరాలు మరియు మొబైల్ నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్, అత్యవసర కాంటాక్ట్... లాంటి ఎన్నో అధునాతన ఫీచర్స్ ను ఈ "శక్తి" యాప్ లో పొందుపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు ధరణీ కిశోర్ , క్రాంతికుమార్ , వెంకటేశులు, ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్, బాబు, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్ , మరియు శక్తి టీమ్స్ సభ్యులు పాల్గొన్నారు.



# సబ్సిడీతో డ్రిప్ పరికరాలు

### ఏపీఎంఐపి ఏపిడి ధనంజయ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** సబ్సిడీతో అందజేసే డ్రిప్ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు ఏపీఎంఐపి ఏపిడి ధనంజయ సూచించారు. మండలంలో బెలుగుప్ప, నక్కలపల్లి గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించి రైతులతో మాట్లాడారు. బిందు తుంపర సేద్య పరికరాలను ప్రభుత్వం సబ్సిడీతో అందజేస్తుందని తెలియజేశారు. ఐదు ఎకరాల పొలం ఉన్న ఎస్సీ, ఎస్టీ రైతులకు డ్రిప్ పరికరాలు 100% సబ్సిడీతో అందిస్తారని, అలాగే 10ఎకరాల వరకు ఉన్న రైతులకు 90% సబ్సిడీతో ఇవ్వడంజరుగుతుందని, అదేవిధంగా 10 ఎకరాల పైన ఉన్న రైతులకు 50 శాతం సబ్సిడీతో డ్రిప్పు పరికరాలు అందిస్తామని తెలిపారు. ఏ గ్రామంలో డ్రిప్పు కావాల్సిన రైతులు వారి గ్రామ పరిధిలోని ఆర్ఎస్కే లో ఏ కంపెనీ డ్రిప్పు కావాలో తెలిపి నమోదు చేసుకోవచ్చని తెలిపారు రైతులు సంప్రదించవలసిన నెంబర్ ఎంఐఏఓ 7995010059. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్ఐపి ఏపిడి ధనంజయ, ఎంఐఏఓ మల్లేష్, సిప్లాన్ కంపెనీ డిసిఓ దిలీప్, జైన్ డిసిఒ అవినాష్ పాల్గొనడం జరిగింది.



# హంద్రీనీవా జలాలకు గంగ పూజ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి గుంతకల్లు నియోజకవర్గం కసాపురం హంద్రీనీవా కాలవ వద్ద కాలవలో ప్రవేశించిన హంద్రీనీవా జలాలకు గంగ పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పెద్దాయన నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని రాష్ట్రము లోని చివరి వరకు తీసుకెల్లి రాయలసీమను సస్యాశ్యామలం చేయాలనే సంకల్పంతోనే ఈ రోజు హంద్రీనీవా కాలువ కు నీటిని విడుదల చేయడం జరిగిందని, పరివాహక ప్రాంతాల రైతులు నీటిని వృధా చేయకుండా వాడుకుని సకాలంలో పంటలు పండించుకోవాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు మరియు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బుద్ధిమాంద్యం యువకుడి ఆచూకీ కనుగొని తండ్రికి అప్పగించిన

### అనంతపురం త్రీటౌన్ సి.ఐ శాంతి లాల్



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** బ్రహ్మ సముద్రం మండలం బుడిమేపల్లికి చెందిన శ్రీరాములు బుద్ధిమాంద్యం కల్గిన తన కుమారుడు భరత్ (18 సం) సహా హైదరాబాద్ వెళ్లి ఈరోజు ఉదయం అనంతపురం ఆర్టీసీ బస్టాండు చేరుకున్నారు కళ్యాణదుర్గం బస్సు ఎక్కాల్సి ఉంది. అంతలోనే స్థానికంగా ఉన్న వాష్ రూంకు తండ్రి వెళ్లాడు. తిరిగొచ్చి చూశాక భరత్ కన్పించలేదు. వెంటనే అనంతపురం త్రీటౌన్ పోలీసు స్టేషన్లో తన కుమారుడు మిస్ అయినట్లు శ్రీరాములు ఫిర్యాదు చేశాడు. సి.ఐ శాంతిలాల్ స్పందించి కేసు నమోదు చేయించడంతో పాటు ఆ బుద్ధిమాంద్యం యువకుడి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఆర్టీసు బస్టాండు, పరిసర ప్రాంతాల్లో గాలించినా ఫలితం లేకపోవడంతో అక్కడి సీసీ కెమేరాలను పరిశీలించారు. ఆ అబ్బాయి బద్వేల్ బస్సు ఎక్కాడని సీసీ కెమేరాల ద్వారా తెలుసుకొని బుక్కరాయ సముద్రం మండలం రెడ్డిపల్లి వద్ద సదరు బస్సును పోలీసులు ఆపి తప్పిపోయిన భరత్ ను హ్యాండోవర్ చేసుకున్నారు. ఆ తర్వాత భరత్ ను అప్పగించడంతో శ్రీరాములు హర్షం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సచివాలయం -1 ఆకస్మిక తనిఖీ చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి దాస నాయక్



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న సచివాలయం –1 మంగళవారం మండల అభివృద్ధి అధికారి దాస నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. అనంతరం పలు దస్త్రాలను పరిశీలించి నూతనంగా, సచివాలయానికి వచ్చిన ఉద్యోగుల లిస్టును ఆయన సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట రమణ, జూనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి, ఇంజనీర్ అసిస్టెంట్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపట్టండి

### ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఎంపీడీవో రవి ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ వెలిగొండ నరసింహులు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. అరకొరగా హాజరైన ఎంపీటీసీ, సర్పంచులతోనే సమావేశాన్ని ముగించారు. సర్వసభ్య సమావేశానికి హాజరైన పలు శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఆర్డబ్ల్యూఎస్ జేఈ ఐజయ్య మాట్లాడుతూ పట్టణంలో రోజు విడిచి రోజు తాగునీటి సరఫరా జరుగుతోందని తెలిపారు.. మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు మాట్లాడుతూ మండలంలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 11 వేల హెక్టార్లు కాగా, ఇందులో 4 వేల హెక్టార్లు సాగైనట్లు గుర్తు చేశారు. మిగిలిన 7 వేల హెక్టార్లలో చిరుధాన్యాలు సాగు చేసేలా రైతుల్లో అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఉపాధి ఏపీవో సుజాత, ఉద్యాన శాఖ అధికారిని యామిని, విద్యుత్ ఏఈ గురుమూర్తి, హౌసింగ్ ఏఈ అశ్వర్థ, ఐసిడిఎస్ సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి, ఎంఈఓ హెచ్ ఈశ్వరప్ప, తదితరులు తమ శాఖల ప్రగతి పనులను సభ దృష్టికి తీసుకువచ్చారు. తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా నిత్య అవసరాలను చౌక ధరల డిపోల ద్వారా సక్రమంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఎంపీడీవో రవి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడ అపరిశుభ్రత లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, ఉరవకొండ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, మండల పరిషత్ ఏవో శంకర్, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడే మండల సర్వసభ్య సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 11.00 గంటలకు, స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు, మండల ఎంపీపీ సి పెద్దన్న అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుంది. కావున, మండల సర్వసభ్య సమావేశం నకు జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసి సభ్యులు, సర్పంచ్ లు, వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు మరియు పంచాయతి కార్యదర్శులు అందరూ తప్పక హాజరు కావలెనని కోరడమైనది. మండల స్థాయి అధికారులు అందరూ మీమీ శాఖలకు సంబంధించిన తాజా ప్రగతి నివేదికలతో హాజరు కావలెనని ఎంపీడీవో లక్ష్మీనారాయణ కోరడమైనది.


## వన్నూరు స్వామి ఉరుసు ఉత్సవాలకు అధికారులకు ఆహ్వానం



**ఉరవకొండ, మేజర్ న్యూస్:** మండలంలోని నెరమెట్ట గ్రామంలో జరిగే వన్నూరు స్వామి ఉరుసు ఉత్సవాలకు హాజరుకావాలని తెదేపా నాయకులు వన్నారెడ్డి పలువురు అధికారులను ఆహ్వానించారు. మంగళవారం నాయకులు వన్నారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాలకు సంబంధించి వివరాలను వెల్లడించారు. ఈ నెల ( జూలై ) 26, 27వ తేదీలలో గ్రామంలో వన్నూరు స్వామి ఉరుసు ఉత్సవాలను దర్గా కమిటీ నిర్వాహకులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 26వ తేదీ గంధం ఊరేగింపులో భాగంగా జెండా ప్రదర్శన, 27వ తేదీ రాత్రి స్వామి షంషేర్ ఊరేగింపు నిర్వహించినట్లు చెప్పారు. అదే రోజు సాయంత్రం ఉరుసు ఉత్సవాలకు హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన కార్యక్రమం ఉండునని గుర్తు చేశారు. ఉరుసు ఉత్సవాలకు హాజరుకావాలని తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్, ఉరవకొండ సిఐ మహానంది తదితరులను తెదేపా నాయకులు వన్నా రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భీమప్ప, నాగరాజు, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.


## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు చర్యలు

### విడపనకల్లు, మాలాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు జిల్లా వ్యాప్తంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వారంలో రెండు రోజులు రోజు రెండు గ్రామాల్లో చొప్పున రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని విడపనకల్లు, మాలాపురం గ్రామాల్లో ఏవో హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులు సాగు చేసిన కంది పంట పొలాలను ఆయన రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కంది పంట 15 నుంచి 25 రోజుల వ్యవధి లో ఉందని, ఈ స్థితిలో పంటను ఆకు తినే పురుగు ఆశించే అవకాశం ఉందని గుర్తు చేశారు. పురుగు నివారణకు వేప నూనె 5 ఎం ఎల్ ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసినట్లయితే పురుగు కట్టడికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఖరీఫ్ సాగులో భాగంగా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొందే చిరుధాన్యాలను సాగు చేయాలని రైతులకు ఆయన సూచించారు. రైతులకు సమాచార హక్కు చట్టంపై ఏవో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి కైలాష్, ఎంపీఈఓ మెర్సీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఏంపా.. చుక్క ముక్క ఏర్పాటు ఓకేనా..!




- అనకొండను తలపిస్తున్న బత్తలపల్లి ఏపీఎం అవినీతి మాయాజాలం
- విస్తుపోయేలా ఒక్కొక్కటి బయటపడుతున్న అక్రమాల బాగోతం
- క్షేత్రస్థాయిలో ఎవరైనా ప్రశ్నిస్తే 'విజిట్' పేరుతో బెదిరింపులు

- ఈసీకి ఇవ్వాలంటూ అదనపు దోపిడీ
- మెటీరియల్ బిల్లు పేరుతో మరో 3శాతం మసూళ్లు
- ముడుపులిస్తేనే సెరికల్చర్ షెడ్లు ఎస్టిమేషన్

**శ్రీ సత్యసయి జిల్లా ప్రతినిధి/బత్తలపల్లి మేజర్ న్యూస్:**

ఏంపా.... ఈరోజు చుక్క ముక్క ఏర్పాటు చేయడం నీ వంతే.. అది కూడా డాబాల్లో ఏర్పాటు చేయాలి... బాగా రుచి కరంగా ఉండాలి.. 13 మంది ఉన్నారు... ఒక్కొక్కరు ఒక్కో రోజు ఏర్పాటు చేయాల్సిందే... ఇది బత్తలపల్లి ఏపీవో ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇచ్చే హుకుం. ప్రతివారం మామూలీవ్వడమే కాకుండా, ఆయన కడుపు నింపడానికి కూడా ఫీల్డ్ అసిస్టెంట్లు తమ జేబులో నుంచి కాసులు బయటకు తీయాల్సిన పరిస్థితి రావడం చూస్తుంటే ఏపీఎం అవినీతి అక్రమాలే కాదు... ఆయన వేధింపులు ఏ స్థాయిలో ఉన్నాయో ఒకసారి తలుచుకుంటే ఫీల్డ్ అసిస్టెంట్లలో ఒళ్ళు జలదరించక మానదు. ఈయన అవినీతి, అక్రమాల తో పాటు భోజనాల్లోనూ కక్కుర్తిపడే ఏపీఎం తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉపాధి పనులతో పాటు మెటీరియల్ వర్క్ కు బిల్లు పెడితే 3 శాతం, ముడుపులిస్తేనే గాని రైతులకు సెరికల్చర్ షెడ్స్ ఎస్టిమేషన్ వేయరంటే ఆయన కాసుల కోసం ఏ స్థాయిలో కక్కుర్తి పడుతున్నారనేది చెప్పకనే తెలుస్తోంది. ఈ లెక్కన ఏపీఎం అక్రమార్చన ప్రతినెల రూ.లక్షల్లో చేరుకుంటోంది.

### క్రమం తప్పకుండా చుక్కా.. ముక్క.. బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లదే ?..

ఏపీఎంకు నాన్ వెజ్ అంటే మహా ఇష్టం.... నాన్ వెజ్ ప్రతిరోజు ఆయన నోట్లోకి పడాల్సిందే. అందుకు తన జేబులో డబ్బులు ఖర్చు కాకుండా తన భోజనం బాధ్యతలను ఫీల్డ్ అసిస్టెంట్లు చూసుకోవాలని హుకుం జారీ చేసినట్లు విశ్వసినీయ సమాచారం. ఏపీఎం డ్యూటీ కి వచ్చారంటే ఒక్కో ఫీల్డ్ అసిస్టెంట్ ఒక్కో రోజు చుక్క, ముక్క (మటన్, చికెన్) ఎంత ఖర్చైనా ఆయన (ఏపీయం) చెప్పిన డాబా లోనే ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అందుకు ఎవరైనా ప్రశ్నిస్తే విజిట్ ల పేరుతో బెదిరింపులకు గురి చేస్తుండడం తో తప్పని పరిస్థితులలో ఆ అధికారికి లొంగి ఆయన చెప్పినట్లు తల ఊపే పరిస్థితి బత్తలపల్లి మండలంలో చోటుచేసుకుంటోంది. సత్యసాయి జిల్లాలోనే ఏ మండలంలోనూ ఎక్కడ లేని విధంగా కడుపుకు తినే భోజనాన్ని కూడా ఇతరులపై రుద్దడం జిల్లా వ్యాప్తంగా చర్చినీ యాంశంగా మారింది.

### 'విజిట్' పేరుతో బెదిరింపుల పర్వం..

ఎవరైనా తను చెప్పినట్లు వినకపోయినా, అడిగినంత మామూలు ఇవ్వకపోయినా సరే... ఈసీల ద్వారా ఫీల్డ్ అసిస్టెంట్లకు చెప్పిస్తారు.. రేపు మీ ఊరికి వచ్చి నీ పని తీరుపై విసిట్ చేస్తామని చెప్పిస్తారు... వారు బయపడి కూడా లేని తప్పులు చూపించి ఎక్కడ వేధింపులు గురిచేస్తారనని ఆగమేఘాలపై ఏపిఎం శరణు గోరే పరిస్థితి ఏర్పడుతుంది. అంతేకాకుండా గత ప్రభుత్వం లో నుంచి ఈయన ఏపీఎంగా పాతుకుపోవడంతో మండలంలో ఎక్కడ ఏం జరుగుతుందో తెలియంది కాదు. అంతేకాకుండా ఏ పార్టీ వచ్చిన ఆ పార్టీలో బలమైన నాయకుని ఆశీస్సులతో ఇక్కడ పనిచేస్తుండడం కూడా కిందిస్థాయి సిబ్బందిపై ఆయన బెదిరింపులకు కారణం అని తెలుస్తోంది. దీంతో ఒకరోజు ముందే ఆ ఏపీఎం వద్దకు వెళ్లి అడిగినంత ముడుపులు ఇచ్చుకంటే చాలు విజిట్ అనే పదమే ఉత్పన్నం కాదు. ఇలా ప్రతి నెలా ఒక్కో ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి పని ద్వారా రూ.8వేలు చొప్పున ఇస్తున్నారని విమర్శలు ఉన్నాయి. 13 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఉండగా వీరి నుంచి ప్రతినెల లక్షరూపాయలు పైగా అప్పనంగా తోచేస్తున్నట్లు సమాచారం.

### రైతుల నుంచి కూడా అక్రమ వసూళ్లే....

ప్రభుత్వం రాయితీపై రైతులకు అందించే సేరి కల్చర్ షెడ్లపై కూడా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే అపవాదును ఏపీఎం మూటగట్టుకున్నారన్న విమర్శలు లేకపోలేదు. సాధారణంగా రైతుకు సెరికల్చర్ షెడ్లు మంజూరై నిర్మాణం పూర్తయిన తర్వాత జేబు నింపమని అడుగుతుంటారు. ఇక్కడ మాత్రం ఏకంగా సెరికల్చర్ షెడ్డు ఎస్టిమేషన్ తోనే చేయి చాస్తున్నారనే విమర్శలు మండల వ్యాప్తంగా వ్యక్తమవుతున్నాయి. రేయనక పగలనకా కష్టపడి పనిచేస్తున్నా పెట్టుబడులు కూడా రాలేని పరిస్థితిలో ఉన్న రైతులను కూడా ఏపిఎం వదలడం లేదనే విమర్శలు మండల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. చేసేదిలేక ఏపియం అడిగినంత ఇచ్చుకొని ఎస్టిమేషన్ తీసుకునే పరిస్థితి కూడా మండలంలో లేకపోలేదు. ప్రతి ఎస్టిమేషన్ కూడా రూ.5000 నుంచి 10000 రూపాయల వరకు దండుకుంటున్నారని విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి.

### మెటీరియల్ బిల్లులోను 3 శాతం ఏపీఎం వాటాలోకే.....

ఉపాధి హామీ కింద వచ్చే మెటీరియల్ వర్క్ అంటే సిసి రోడ్లు, ఆర్టికల్చర్, తదితర పనులు చేపడతారు.కాంట్రాక్టర్ల ద్వారా ఈ పనులను ఉపాధి పథకం కింద పని చేయిస్తుంటారు. వీటి బిల్లులు పడగానే ప్రతి కాంట్రాక్టర్ తనకు మంజూరైన బిల్లులో 3శాతం అమ్యమ్యాలు చెల్లించుకోవాల్సి ఉంటుంది. లేదంటే బిల్లు పడినా సంతకం పెట్టకుండా తిప్పుకుంటూ కాలయాపన చేస్తుండటంతో చేసేది లేక ఏపీయం చెప్పిన ప్రకారం ఇచ్చుకుని బిల్లు పుచ్చుకొనే పరిస్తితి బత్తలపల్లి ఏపీఎం కార్యాలయంలో చోటు చేసుకుంటుంది.

## సచివాలయ సిబ్బందికి ఘన సత్కారం



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి నగరూరు గ్రామ సచివాలయం నందు విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వెళుతున్న సిబ్బందిని మంగళవారం సర్పంచ్ రుక్మాంగదరెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతోను, పూలమాలతోను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందిని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవ చేస్తూ, ఐదు సంవత్సరాల కాలం ప్రతి ఒక్కరితో సమన్వయంతో విధులు విజయవంతంగా నిర్వర్తించి ఇలా బదిలీపై వెళ్లడం బాధాకరమని, అయితే ఉద్యోగులకు బదిలీ అనేది సహజమని, ఇంతకాలం మా గ్రామ సచివాలయ పరిధిలో విజయవంతంగా విధులు నిర్వర్తిస్తూ తెచ్చుకున్న పేరు ప్రఖ్యాతలు కొనసాగిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

కనేకల్లు, మేజర్ న్యూస్ : రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని గంగలాపురం టిడిపి నాయకులు అన్నారు. కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు కనేకల్ మండలం గంగలాపురం గ్రామంలో ఐదవ రోజు సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నాయకులు బోయ మహేష్, మరెన్న, ఉలిగప్ప ఆ గ్రామంలో ప్రతి ఇంట తిరుగుతూ సంవత్సర పాలనలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేశారు. అలాగే వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా అడుగులు వేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం..

## జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్



**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి. మేజర్ న్యూస్:** “100 శాతం అక్షరాస్యతే లక్ష్యంగా ఉల్లాస్ చైతన్యంతో గడపగడపకూ విద్య” ను అందించాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలో రెండవ విడత “ఉల్లాస్” కార్యక్రమం నిర్వహణపై జిల్లా స్థాయి కమిటీ కన్వర్జేన్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే “ఉల్లాస్” కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి శ్రీ సత్యసాయి జిల్లాలో 15,954 మంది వయోజన నిరక్షరాస్యులను లక్ష్యంగా పెట్టుకుని అమలైన అక్షరాస్యత కార్యక్రమం విజయవంతమైందన్నారు. 1,595 మంది స్వచ్ఛంద ఉపాధ్యాయుల సహకారంతో బోధనా తరగతులు నిర్వహించబడి మొత్తం 13,985 మంది పరీక్షలకు హాజరుకాగా, 13,731 మంది (98%) విజయవంతంగా ఉత్తీర్ణత సాధించారన్నారు.

ఇప్పటికే సాధించిన ఈ పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వం “అక్షర ఆంధ్ర” అనే ప్రత్యేక అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. దీని ద్వారా 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం వయోజన జనాభా కార్యాచరణాత్మక అక్షరాస్యతను పొందేలా చేయడం లక్ష్యంగా నిర్ణయించిదన్నారు.

2025-26 సంవత్సరానికి శ్రీ సత్యసాయి జిల్లాకు 93,886 మంది నిరక్షరాస్యులను లక్ష్యంగా నిర్ణయించి బోధనా తరగతులు నిర్వహించాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా మహిళలు, పురుషులకు చదవడం, రాయడం, ప్రాథమిక గణితం, డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ లక్ష్య సాధనలో సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, డ్వామా (ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.), జిల్లా ప్రణాళిక శాఖ, మేప్మా వంటి సంస్థల సహకారం కీలకం కానుందని, ముఖ్యంగా, నిరక్షరాస్యులను గుర్తించి వారికి స్వచ్ఛందంగా బోధించేందుకు ఉపాధ్యాయులను ఎంపిక చేసి, వారికి తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు.

**కార్యాచరణ ప్రణాళిక:-**

**ఆగస్టు 7: అక్షరాస్యత కేంద్రాల ప్రారంభం..**

**ఫిబ్రవరి 2026: బోధనా తరగతుల ముగింపు..**

**మార్చి 2026: అక్షరాస్యత పరీక్షలు నిర్వహణ..**

**జూలై 26లోపు:** ఒక్కో వాలంటీర్ ఉపాధ్యాయునికి 10 మంది నిరక్షరాస్యులు జత చేసి, సమగ్ర నివేదికలు సమర్పించాలి.

ప్రతి నిరక్షరాస్యునికి రెండు పాఠ్య పుస్తకాలు, దృశ్య-శ్రవణ శిక్షణ వీడియోలు ఉచితంగా అందుబాటులోకి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యా శాఖ డిడి యస్. వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ శివశంకర్, డ్వామ విజయప్రసాద్, ఐసీడీఎస్ పీడీలు శ్రీదేవి, డీ ఈ ఓ కిష్టప్ప, జి ఏ స్ డ బ్ల్యూ ఎస్ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, స.పౌ. శాఖఅసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా నోడల్ అధికారి ఈ. జనార్ధన్ గౌడ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను వేగవంతం చేయండి..

**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి:** మేజర్ న్యూస్: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు సందర్భంగా అభివృద్ధి పనులను వేగంగా చేపట్టాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ పేర్కొన్నారు. మంగళవారం స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ తోపాటు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా ఎస్పీ రత్న, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర తదితరులు శ్రీ సత్య సాయి మందిరంతో పాటు పలు ప్రాంతాలను సందర్శించారు. తొలుత హెలిప్యాడ్ సందర్శించి పలు ఆదేశాలు జారీ చేశారు. వెస్ట్ గేటు నుండి ఔటర్ రింగ్ రైడ్ పరిశీలించారు. వెస్ట్ గేటు సర్కిల్ నందు శ్రీ సత్య సాయి విగ్రహం ఏర్పాటుకు పలు సూచనలు చేశారు. శ్రీ సత్యసాయి విమానాశ్రయం దగ్గర ఉన్న జాతీయ రహదారి 44 రోడ్డు సందర్శించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. శిల్పారామం సందర్శించి సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. చిత్రావతి రోడ్డు రహదారికి మరమ్మతులు చేయించి, మొక్కలు నాటాలని, బోటింగ్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని, లైటింగ్ ఏర్పాటు చేయాలనే పలు సూచనలు జారీ చేశారు. జయంతి వేడుకల సందర్భంగా నవంబర్ 22,23 తేదీలలో జరిగే కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఏర్పాట్లను చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వార్డు పర్యటనలో మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో ముక్కడిపేట నందు వార్డు పర్యటనలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున పాల్గొన్నారు. ముక్కడిపేటలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని రోడ్లు కాలువలు నిర్మాణం చేపడతామని, వార్డులో ఉన్న ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో త్వరలో విడుదల కానున్న 92 కోట్ల రూపాయల్లో వార్డుల అభివృద్ధి దిశకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు అమర్ నాథ్, షఫీఉల్లా, అంజాద్, సనాఉల్లా, అల్లాబకాష్, జంషీర్ బాషా, అబూబకర్, డి.ఈ.ఈ. వాణి, ఏ.ఈ. ధీరజ్, సచివాలయం సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన

## అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేష న్లో ఉన్న పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా దర్యాప్తు చేపట్టాలని సీఐ గడ్డం నాయుడు కు తెలిపారు. అనంతరం 2.0 నవ్యాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. గంజాయి, ఎన్డిపిఎల్ ఎన్ఫోర్స్మెంట్ కార్యక్రమాలను మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి రామమోహన రెడ్డి, మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో శాంతిభద్రతకు బాధ్యత వహించండి : ఎస్సై ఈశ్వరయ్య



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** గ్రామాల్లో శాంతిభద్రతలు పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని గుమ్మగట్ట ఎస్సై ఈశ్వరయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్పి ఆదేశాల మేరకు ఉన్నత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫిడెన్స్ అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వ చట్టాలపై అవగాహన పెంపొందించుకుని శాంతిభద్రతలు పరిరక్షించేందుకు సహకరించాల న్నారు. బాల్య వివాహాల నివారణకు గ్రామాల్లో బాల్య వివాహాలు జరిపే ప్రయత్నంలో పోలీసులకు సమాచారం ఇచ్చి బాలికలను సమర్పించాలని కోరారు. అసాంఘిక కార్యక్రమాలపై గ్రామస్థాయిలో పనిచేసే అధికారులు కార్యకర్తలు పోలీసులకు సమాచారం అందించే శాంతి భద్రతలు నేలకొల్పేందుకు చేయాలన్నారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామస్థాయి అధికారులు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ మారెమ్మ దేవి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ పరిది లోని ఆటోనగర్ భగీరథ సర్కిల్ లో వెలసిన శ్రీ మారెమ్మ దేవి ఆలయ 27వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశేష భక్తుల నడమ వేదమంత్రాలతో మూలవిరాట్ మారెమ్మ విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మారెమ్మ దేవి విగ్రహానికి వివిధ రకాల పూలంకరణతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రతి ఏడాది ఆషాడ మాసం ఆఖరి మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జ్యోతుల మ హెూత్సవ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయతిగా ఉంది. కార్యక్రమంలో పలువురు భక్తాదులు పాల్గొని అమ్మవారికి పూజలు గావించి తమ భక్తిని చాటు కున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదానం గావించారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ గోపాల్, రమేష్ రెడ్డి, లింగారెడ్డి, రామప్ప, బసప్ప, హనుమంతు, మదన గోపాల్ తో పాటు ఆటోనగర్, వీవర్స్ కాలనీ, సడ్లపల్లి ప్రాంత ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**లేపాక్షి, మేజర్ న్యూస్:** లేపాక్షి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయాన్ని మంగళవారం టూరిజం, కల్చర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తో కలిసి సందర్శించారు. వారి రాక సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల తో ఘనస్వాగతం పలికారు. ఆపై ఆలయంలో స్వామివారి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. పూజల అనంతరం వారిని వేద పండితులు ఆశీర్వచనాలు పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి జ్ఞాపికను బహుకరిస్తూ సన్మానించారు. అనంతరం గైడ్ కలెక్టర్ తో పాటు ఆలయ విశిష్టతను చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, టూరిజం మేనేజర్ ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్య విద్యార్థులకు అవసరం..

## - హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ పి.కల్లూరావు



**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణం లోని నింకంపల్లి రోడ్డు లోని విద్యారణ్య అవాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జరిగిన అవగాహన సదస్సులో బొంబాయి హై కోర్టు అడ్వకేట్ డాక్టర్ పి. కల్లూరావు విద్యార్థులకు విద్యకు సంబందించిన అనేక విషయాలు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతో పాటు క్రమశిక్షణ విలువలు పెంపొందించుకోవాలని తెలిపారు. పరోపకారం సేవా భావంతో విద్యార్థులు రానించాలని కోరారు. విద్యావంతులు అన్ని చోట్ల పూజింప బడతారని వివరించారు. సమాజానికి విద్యార్థులు సేవలు అందించి అభివృద్ధికి రావాలని కోరారు. ఈ సందర్భంగా కల్లురావు కు విద్యారణ్య ఆవాస పాఠశాల వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో అనురాధ, రత్నయ్య, కరె రమేష్ ,దేవాంగం శంకరప్ప, ప్రధానా చార్యులు ఆనందకుమార్ ,ఆచార్య బృందం పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డును అభివృద్ధి చేస్తాం

**- చైర్మన్ అంబటి అరుణశ్రీ, వైస్ చైర్మన్ ఎం అయ్యప్ప**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని బత్తలపల్లి రోడ్డు వద్ద గల వ్యవసాయ మార్కెట్ అన్ని విధాలుగా అభివృద్ధి దిశలో నడుపుతామని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంబటి అరుణశ్రీ, వైస్ చైర్మన్ ఎం.అయ్యప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో గల ఆర్డీవో మహేష్ కు మార్కెట్ యార్డ్ యొక్క స్థితిగతులను తెలియజేశారు. తదుపరి గత ప్రభుత్వ హయాంలో గత ఐదు సంవత్సరాలుగా దాదాపు 56 లక్షలు మార్కెట్ యార్డుకు ఆదాయాన్ని కోల్పోవడం జరిగిందని, ఆ ఆదాయమును రాబట్టుకునే విధంగా చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా మార్కెట్ యార్డులో ఆదాయాన్ని పెంచుకోవడానికి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణము చేపట్టదలిచామని తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో ధర్మవరం మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నోచుకోలేకపోవడం బాధాకరమని తెలిపారు. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో మార్కెట్ యార్డును అన్ని రకాలుగా ఆదాయాలను సమకూర్చుకుంటూ, అభివృద్ధి బాటలో నడుపుతామని తెలిపారు. అభివృద్ధి బాటకు కావలసిన సలహాలు సూచనలు ఆర్డిఓ వద్ద స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఇందుకు చట్టబద్ధంగా ప్రభుత్వం ద్వారా తీసుకోవలసిన



చర్యలను కూడా మాకు ఆర్డిఓ వివరించడం జరిగిందని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఆరోగ్య శాఖామంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్ మమ్ములను కమిటీలో పదవి ఇచ్చినందుకు మరోసారి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ కు సాధించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని, ఇందుకు మా వంతుగా మా ప్రయత్నాలను నిరంతరం కొనసాగిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిజెపి నాయకులు అంబటి సతీష్, మార్కెట్ యార్డ్ కార్యదర్శి నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

# గుర్తుతెలియని లింకులను ఓపెన్ చేయవద్దు.. ఎస్సై సుధాకర్ యాదవ్

**రామగిరిలో సైబర్ మోసాలపై కేసు నమోదు..**
**పోలీసుల దర్యాప్తు ప్రారంభం..**
**సైబర్ భద్రతపై ప్రజల కోసం అవగాహన సందేశం..**



**రామగిరి మేజర్ న్యూస్:** గుర్తుతెలియని ఏ లింకులను ఓపెన్ చేయవద్దు అని రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ ప్రజలకు సూచించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రామగిరిలో సైబర్ మోసాల పై కేసు నమోదు చేశామని పోలీసులు దర్యాప్తు ప్రారంభించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వివరాల్లోకి వెళితే రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో సొల్ల గంగయ్య అనే వ్యక్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కంబదూరు బ్రాంచ్ లో ఉన్న తన ఖాతా నుంచి అనుమానాస్పదంగా పెద్ద మొత్తంలో డబ్బులు డెబిట్ అయినట్లు ఫిర్యాదు చేశారు. ఈనెల 19వ తేదీ నుంచి 20వ తేదీల మధ్య జరిగిన నాలుగు లావాదేవీల ద్వారా మొత్తం 66 వేల నగదు తీసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు సైబర్ నేరాలు మరియు ఐటీ చట్టం 2000, భారత శిక్షాస్మృతి ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా సైబర్ భద్రతపై ప్రజల కోసం ఎస్సై సుధాకర్ యాదవ్ మీడియా ద్వారా అవగాహన కల్పించారు. ఎస్సై సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ సైబర్ నేరాల ద్వారా మీరు మీ కుటుంబ సభ్యులు మోసపోకుండా ఉండాలంటే కొన్ని సూచనలు పాటించాలని ఆయన తెలిపారు. ఎవరు అడిగినా మీ ఏటీఎం పిన్ నెంబర్ న ఇవ్వకూడదని, గుర్తు తెలియని లింకులను క్లిక్ చేయకండి అని ,మన ఖాతాలో ఎంత ఉందో సామాజిక మాధ్యమాల్లో చెప్పకూడదని, ఒకవేళ మీ ఖాతాలో అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లయితే తక్షణమే 1930 లేదా సమీప పోలీస్ స్టేషన్ సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా మన మొబైల్లో డబ్బులు పెట్టుకుంటే.. వాటి రక్షణ కూడా మన బాధ్యత ..అని ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ యాదవ్ ప్రజలకు తెలియజేశారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మాన సభ

**-రూ.8లక్షలు విలువ గల**
**కంప్యూటర్లు అందజేసిన ఉపాధ్యాయుడుకు సన్మానం**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడంతో పాఠశాలలో సన్మాన సభ నిర్వహించారు. ఈ సన్మాన సభ ప్రధానోపాధ్యాయులు బాలమురళి అధ్యక్షతన నిర్వహించారు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు సాయి ప్రసాద్, రాఘవేంద్రలకు ప్రధాన ఉపాధ్యాయులు తోటి ఉపాధ్యాయులు రాధాకృష్ణ, కిషోర్, అశ్వర్థ నారాయణ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని వారికి పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలకు వీలు చేసిన సేవలు కొనియాడారు. ఈ పాఠశాలలో ఏ విధంగా అయితే మంచి పేరు తెచ్చుకున్నారు, పోయిన పాఠశాలలో కూడా అదేవిధంగా మంచి పేర్లు తెచ్చుకోవాలని సూచించారు. అలాగే పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అశ్వర్థ నారాయణ పాఠశాలకు రూ. 8



లక్షలు విలువ గల 20 కంప్యూటర్లు వాటి సంబంధించిన పరికరాలను ఉచితంగా అందజేశారని, ఈ సభలోనే ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుని కూడా సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాశీకి సర్వ కుల శల్య భస్మం

తాడిపత్రి,మేజర్ న్యూస్ తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది వద్ద రుద్రభూమి నుంచి సమస్త హిందూ బంధువుల ఏకాభిప్రాయం మేరకు



మున్సిపల్ చైర్ పర్సన్ జేసి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక వాహనంలో కాశీకి సర్వ కుల శల్య భస్మంను తీసుకెళ్లారు. తాడిపత్రి లోని రుద్రభూమి భవిష్యత్తు తరాల అనుగుణంగా అభివృద్ధి చేయుటకు కైలాస మోక్షధామం పేరుతో సొసైటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మొదటగా స్మశానవాటిక పునరుద్ధరణలో భాగంగా సమాధులన్నింటినీ సమతల పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలువడిన శల్యములను (ఎముకలను) ఒక ప్రదేశంలో ఉంచి పండితుల సలహా మేరకు "నారాయణ బలి" ఆపమృత్యు నవగ్రహ హోమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వచ్చిన శల్య భస్మమును నెల 22వ తేదీన ఆషాఢ మాస అమావాస్య రోజున ప్రయాగ (త్రివేణి సంగమం), కాశీ క్షేత్ర కలపనున్నారు. చనిపోయిన వారి ఆత్మ శాంతి కోసం ప్రత్యేక పూజలు చేసి గంగలో కలపడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కమిటీ కోశాధికారి సూర్యముని, రాధాకృష్ణ, వరదా పుల్లయ్య, హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా పై విస్తృతంగా దాడులు నిర్వహించండి

**- కమిషనర్ నాగ మద్దయ్య**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం ప్రొహిబిషన్ పరిధిలో విస్తృతంగా సారాయి పై దాడులను నిర్వహించాలని అనంతపురం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, పుట్టపర్తి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్నెంట్ నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరంలోని ఎక్సైజ్ స్టేషను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ చాలా రహిత గ్రామాలుగా అధికారులు సిబ్బంది తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అంతేకాకుండా నాటు సారా పై కలిగే నష్టాలను కూడా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం కలదు అని తెలిపారు. అదేవిధంగా బైండోవర్లు పై కంప్లీట్ చేయాలని, నవోదయం విజయవంతం చేయాలని తెలిపారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ చంద్రమణి, సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు, సుధాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధర్మవరం విద్యార్థులు బాల్ బ్యాడ్మింటన్ అండర్ 16 బాలుర విభాగం లో అనంతపురం జిల్లా తరపున ముగ్గురు విద్యార్థులు ఎంపిక అవడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు రామక్రిష్టప్ప ఫిజికల్ డైరెక్టర్



నాగేంద్ర తెలిపారు. ఆదివారం న్యూ టౌన్ జూనియర్ కళాశాలలో బాల్ బాడ్మింటన్ అండర్ 16 బాలుర విభాగం నుంచి ఎస్ మనోజ్ కుమార్, వై అశోక్, జి సాయి ప్రసాద్ ఎంపికయ్యారన్నారు. వీరు ప్రకాశంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా తరుపున పోటీల్లో పాల్గొంటారని పిడి నాగేంద్ర తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు ప్రకాష్, శ్రీనివాసులు, నాగేంద్ర, లలితమ్మ, నాగరాజు, రామాంజనేయులు తదితర ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# సిపిఐ నూతన పట్టణ కమిటీ ఎంపిక

**- పట్టణ కార్యదర్శిగా రెండవసారి పూలశెట్టి రవి ఏకగ్రీవం**

**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** సిపిఐ ధర్మవరం పట్టణ నూతన కమిటీని స్థానిక ఎన్జీవో హోం నందు మంగళవారం నిర్వహించారు. సిపిఐ పట్టణ మహాసభలో భాగంగా నూతన కమిటీని ఎంపిక చేసినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ గారు, చేనేత,చేతి వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు పేర్కొన్నారు. పట్టణ కార్యదర్శిగా పూలశెట్టి రవికుమార్ 2వ సారి ఏకగ్రీ వం ఎన్నిక కాగా



పట్టణ సహాయ కార్యదర్శిగా ఎర్రంశెట్టి రమణ శ్రీనివాసులు కార్యవర్గ సభ్యులు గా వెంకటస్వామి, వెంకటనారాయణ, రాజా,చెన్నంపల్లి శ్రీనివాసులు, శ్రీధర్, ఆదినారాయణ, శ్రీనివాసులు, వేణుగోపాల్, లక్ష్మీనారాయణ, తాజుద్దీన్, మసూద్, ఈశ్వర్,జనార్ధన్ లలితమ్మ,లింగమ్మ, తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

# మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ప్రత్యేక కృషి

**- నూతన పాలకవర్గం**



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం మార్కెట్ యార్డు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేసి ఆదాయ మార్గం వచ్చేలా చర్యలు తీసుకుంటామని మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబటి అరుణ శ్రీ, వైస్ చైర్మన్ ముల్లగూరు అయ్యప్పలు పేర్కొన్నారు. మార్కెట్ యార్డ్ సర్వసభ్య సమావేశం నూతన కమిటీ ఇచ్చే మొదటిసారిగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం మార్కెట్ యార్డ్ ప్రస్తుతం స్థితిగతులపై స్థానిక కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మార్కెట్ యార్డ్ అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై సభ్యులతో కలిసి చర్చించారు. ప్రతి సారి విధిగా సమావేశాలు నిర్వహించి మార్కెట్ యార్డ్ ను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలని చైర్మన్ అంబటి అరుణశ్రీ పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు అచ్చమ్మ, రాములమ్మ, నాగార్జున, రవీంద్ర, సాంబశివ నాయక్, వాణి, ఎం.జి నాగమణి, ఆజాద్ బాబు, చిగిజర్ల రాఘవరెడ్డి, సాకే ఓబులేసు, నాగూర్ బి, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు బండి మల్లికార్జునను పరామర్శించిన పరిటాల శ్రీరామ్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** నెల వ్యవధిలో జరిగిన వేరువేరు సంఘటన లలో తండ్రి, కుమారుడిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కుడు బండి మల్లికార్జునను మంగళ వారం వారి స్వగృహంలో ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పరామర్శించి, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని మలక్ వేముల క్రాస్ లో గల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు బండి మల్లికార్జున తండ్రి గంగులప్ప రోడ్డు ప్రమాదంలో గాయపడి గత నెల 11వ తేదీన మృతి చెందగా, వారి కుమారుడు రూపేంద్ర మే నెల 13వ తేదీన ప్రమాదవశాత్తు నా మిద్దె పైనుండి క్రిందప డి మృతి చెందడం జరిగింది. ఎనుములవారిపల్లి సమీపాన గల హంద్రీనీవా కాలువ పనులను పర్యవేక్షించ డానికి వచ్చిన పరిటా ల



శ్రీరామ్ అనంతరం మలక వేముల క్రాస్ లోని బండి మల్లికార్జు న స్వగృహానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర్, రమేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ బిజిలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి..

### డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ

**రామగిరి మేజర్ న్యూస్:** పీఎం సూర్య ఘర్ బిజిలి యోజన పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ తెలిపా రు. ఈనెల 24వ తేదీన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలో చెన్నేకొత్తపల్లి కనగానిపల్లి మరియు రామగిరి మండలం విద్యుత్ వినియోగ దారులకు ఎన్ ఎస్ గేట్ విద్యుత్ సబ్స్టేషన్ నందుపీఎం సూర్య ఘర్ బిజిలి యోజన పథకం గురించి అవగాహన సదస్సు జరుగుతుంది అని విద్యుత్ శాఖ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధు లు విద్యుత్ శాఖ అధికారులు, సోలార్ వండర్లు,బ్యాంకు అధికారులు హాజరు అయ్యి పీఎం సూర్య ఘర్ బిజిలి యోజన పథకం గురించి వివరిస్తారని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఈ పథక ఉద్దేశం గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్ అందించబడుతుంది అని వినియోగ దారులు ఇంటి పైకప్పు పై సౌర పలకలను ఏర్పాటు చేసుకొనుట ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసుకొని మన ఇంటి అవసరాలకు వాడుకుని మిగులు విద్యుత్ కు విద్యుత్ సంస్థ ద్వారా వినియోగదారుని బ్యాంకు అకౌంట్ కు నగదు చెల్లింపు జరుగుతుంది అని, ఈ సౌర పలకలు సుమారు 25 నుంచి 30 సంవత్సరాల వరకు మన్నిక వస్తాయని ఆయన తెలిపారు .కావున ఈ నెల 24వ తేదీన జరిగే సమావేశానికి చెందిన చెన్నై కొత్తపల్లి కనగానపల్లి రామగిరి మండలం విద్యుత్ వినియోగదారులు హాజరై ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి.

### భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ.



మడకశిర మేజర్ న్యూస్: నియోజకవర్గ పరిధిలోని మోర్ బాగల్ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ భూత్ ఇంచార్జ్ నాగరాజు భార్య అరుణ ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడడంతో ఆమెతలకు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటి న మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో ఆమె మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకుని మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆమె భౌతిక కాయానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వారి కుటుంబానికి భరోసా కల్పించారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**కదిరిటౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు 20వ వార్డు 96 బూత్ పరిధిలో క్లస్టర్ ఇంచా ర్జ సాలంకి హనుమం తరావు, కన్వీనర్ కార్తీక్ సుపరిపా లనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. బూత్ పరిధిలోని ఇంటికి వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్నాం సంక్షేమ పథకాలను వివరిస్తూ.. కరపత్రాలను అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంవత్సరం కాలం పాలనలో తిన హామీలను అమలు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని ఆయన పిలుపుని చ్చారు. కార్యక్రమంలో వార్డు నాయకులు పాల్గొన్నారు.

## మాస్టారు.. మాస్టారు.. అంటూ

### అయ్యవారికి పంగనామం పెట్టిన శిష్యురాలు.

అయ్యవారికి హెరాస్మెంట్ ,

లక్ష రూపాయలు వసూలు.

ప్రతినెల లక్ష రూపాయలు తనకి ఇవ్వాలంటూ డిమాండ్...

**ఆత్మహత్య చేసుకోవాలని డిసైడ్ అయిన అయ్యవారు. ఆఖరి అవకాశంగా పోలీసులకు ఫిర్యాదు. పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేసి అయ్యవారిని కాపాడిన వైనం.**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో ఉపాధ్యాయు డిగా పని చేస్తున్న వ్యక్తికి గత ఐదు సంవత్సరాలు చదువు కోసం కాల్ చేస్తే, తన శిష్యురాలితో మాట్లాడుతూ ఉండేవాడు అవసరమైన సలహాలు సూచనలు ఇస్తూ ఉండేవాడు. కొన్ని రోజులు గడిచిన తర్వాత ఆ శిష్యురాలు భవిష్యత్తులో చేయాల్సిన ప్రణాళికల గురించి అడిగిన ప్రతిసారి సలహాలు ఇస్తూ తన సొంత చెల్లెలుగా వ్యవహరించేవాడు.కాలేజీ ఫీజు కట్టలేదని చెప్పినప్పుడు ఆర్థిక సహాయం కూడా చేసేవాడు. అయితే ఆ శిష్యురాలు మాత్రం దీన్ని ఆసరాగా చేసుకుని తన బాయ్ ఫ్రెండ్ తో కుమ్మక్కై అయ్యవారితో ఫోన్ కాల్స్ చేస్తూ తనను వేధిస్తున్నాడని అత్యాచారం చేస్తున్నాడని కల్ల బొల్లి, మాటలు చెప్పి లక్ష రూపాయలు వసూలు చేసింది. అంతేకాకుండా ప్రతినెలా లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసింది డబ్బులు ఇవ్వకపోతే రచ్చ కీడుస్తానని బెదిరింపులకు దిగింది. అయ్యవారు చేసేదేం లేక జీవితం మీద విరక్తి చెంది ఆత్మహత్య వరకు వెళ్ళాడు చివరి అవకాశంగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు పూర్తిస్థాయిలో కూపిలాగి అయ్యవారి ప్రాణం కాపాడారు హైపర్ యాక్టివ్‌గా ఉన్న ఆశిష్యురాలిని పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు సమాచారం.

## వైసిపి నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం.

### మీడియా సమావేశంలో వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప.



**మడకశిర, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రధాన నాయకులే లక్ష్యంగా చేసుకొని రెడ్ బుక్ రాజ్యాంగంతో ప్రతి ఒక్కరి పైన అక్రమ కేసులు బనాయిస్తోందని వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప మండిపడ్డారు.మంగళవారం స్థానిక పట్టణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,,, ప్రతిపక్షం అనేది ఉంటేనే ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకొని ప్రజలకు మంచి చేస్తుందని అలాంటిది ప్రతిపక్షమే లేకుండా చేసి ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులను సైతం అక్రమ అరెస్టులు చేసి ప్రతిపక్షాన్ని అనగ తొక్కుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవహేళన చేసే విధంగా ప్రస్తుత కూటమి తీరు ఉందని విమర్శించారు.గ్రామాల్లో కార్యకర్త స్థాయి నుండి సూపర్ సిక్స్ పథకాల కోసం చేసిన పోరాటం ఫలితంగానే అందరికీ తల్లికి వందనం అందిందని దీనికి భయపడి భవిష్యత్తులో వైకాపా పార్టీ ఎలాంటి పోరాటాలు చేయకుండా ఉండేందుకు భయభ్రాంతు సృష్టిస్తోందని చంద్రబాబు ఎన్ని కేసులు మాపై మోపిన పోరాటాలు ఆగవని హెచ్చరించార్చుఇ ఇక్కడ ఉన్న వాళ్ళందరూ గొప్పవాళ్లే అని ఒకరికొకరు పొగుడుకున్నారే తప్ప మంత్రుల రాకనుండి మడకశిరకు ఒరిగిందేమీ లేదని ఈరలక్కప్ప ఎద్దేవా చేశారు.నడిరోడ్డులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ గురించి మాట్లాడితే టిడిపి అధికారంలో ఉన్నప్పటినుండి అది అక్కడే ఉందని దాన్ని తెలుసుకోకుండా ఎమ్మెల్యే మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వైసి గోవర్ధన్ రెడ్డి,అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి,ఎంపీపీ కవితా సత్యనారాయణ,మండల కన్వీనర్లు రామిరెడ్డి, త్రిలోక్, సతీష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, శ్రీరాములు, తిమ్మప్ప, వివిధ విభాగాల అధ్యక్షులు శేషాద్రి, నరసింహ, సికిందర్, మల్లికార్జున, సర్పంచులు ఆర్మీ మూర్తి, హనుమంత గౌడ్, నాయకులు మంజునాథ్, రంగనాథ్, రుద్రప్ప, నాగభూషణ్ రెడ్డి, గోపి, దను తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**పరిగి మేజర్ న్యూస్:** సిరేకోళంపంచాయతీ పరిశుభ్రంగా ఉంచడమే ప్రధాన లక్ష్యంగా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ అన్నారు. మంగళవారం ఉదయం బీసీ కాలనీ లో పారిశుద్ధ్య కార్మికుల చేత చెత్తాచెదారం డ్రైనేజీలో మురుగునీరుని శుభ్రం చేపిస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లి డ్రైనేజీలలో శుభ్రంగా తడి, పొడి చెత్త వేరు చేసే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆరోగ్యకరమైన గ్రామంగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.

## పదవీ విరమణ చేసిన ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక సహాయం మొత్తాల చెల్లింపులు



**కదిరి, మేజర్ న్యూస్ :** గత ఏడాది జూన్ 30 లోపు పదవీ విరమణ చేసిన ఏపిఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు క్రెడిట్ కోపరేటివ్ సోసైటి విజయవాడ వృద్ధా ప్య ఆర్థిక సహాయం కింద కదిరి డిపో నం దు దరఖాస్తు చేసిన 154 మంది రిటైర్డు ఉద్యోగులకు ఒక్కొక్కరికి సరాసరి రూ.1544 లు ప్రకారం రూ.24.00 లక్షలు మంగళవారం వారి బ్యాంక్ ఖాతాలో జమ చేసినట్లు కదిరి డిపో మాజీ సిసిఎస్ డేలిగేట్ హరిమోహన్, ప్రస్తుత డేలిగేట్లు ఎన్.వి.రమణ, సుబ్బా రెడ్డిలు తెలిపారు. సిసిఎస్ ను సమర్థవంతముగా నడిపిస్తున్న నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.రమణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు లకు, సిసిఎస్ పాలక వర్గ సభ్యులకు కదిరి డిపో నాయకులు, రిటైర్డు ఉద్యోగ నాయకులు బాష, సురేంద్ర రెడ్డి, నరసింగ రావులు ధన్యవాదములు తెలియజేశారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండలంలోని చోళ సముద్రం, బిసలమ నేపల్లి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవ సాయ శాఖ సిబ్బంది నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారిని డి .శ్రీలత మాట్లాడుతూ ఖరీఫ్ 2025 కి సంబంధించి ఇన్సూరెన్సు రైతులు చెల్లించే విధానము గురించి, మట్టినాము నాలను అనుసరించి ఎరువుల వాడకము, సూక్ష్మ పోషకాల కల్పన, విత్తన శుద్ధి, ఈ -పంట గురించి, పంట వేసిన ప్రతి రైతు ఈ -పంట యందు నమోదుచేసుకోవాలని తెలియ చేయడం జరిగింది. మల్బరీ షెడ్స్, తోటల పెంపకము గురించి వివరించారు. ఈ కార్యక్రములో మార్కె ట్ యార్డ్ డైరెక్టర్ మాలక్క, నాయకులు ,గ్రామ రైతులు, ఏఈఓ అమరేష్ రెడ్డి, ఇన్సూరెన్సు కంపెనీ ప్రతినిధి నరేంద్ర, విఎస్ఏ స్వప్న , జెడ్‌బిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## డీలర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొండకమర్ల పంచా యతీ కి సంబంధిం చిన ఎద్దులవారిపల్లి గ్రామానికి చెందిన ఎఫ్పి షాప్ డీలర్ ప్రభు త్వము నిర్ణయించిన సమయపాలన నిమి త్తం లేకుండా లబ్ధిదా రులకు నిత్యవసర సరుకులు సరిగా అందించడం లేదని, మంగళవారం ఇన్ చార్జ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామా నికి చెందిన పలువురు మాట్లాడుతూ డీలరు ప్రభుత్వం తెలిపిన సమయపాలన పాటించడం లేదని, బియ్యం తూకం సక్రమంగా వేయడం లేదని వారు తహ సిల్దార్ తో పేర్కొ న్నారు. వెంటనే ఆ డీలర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో నాగేంద్రప్ర సాద్, కార్తీక్, గంగాద్రి తదితరులు ఉన్నారు.

# తెలియకుండానే డ్రగ్స్ వలలో విద్యార్థులు

**అసిస్టెంట్ కమిషనర్ చంద్ర శేఖర్ రెడ్డి**





**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా పై ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాల నందు విద్యార్థులకు మార్గద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను నష్టాలను వివరంగా తెలుపుటకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమకు తెలియకుండానే డ్రగ్స్ వలలో పడుతున్నారని, చెడు స్నేహితుల వల్ల మంచి విద్యార్థులు కూడా క్రమంగా వ్యసనాల బారిన పడి డ్రగ్స్ వినియోగం నుండి విక్రయదారులలాగా మారుతున్నారని, ఇది చాలా బాధాకరమైన విషయమని, తల్లితండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని ఎంతో శ్రమకూర్చి వారిని చదివిస్తున్న విషయాన్ని గమనించాలని కోరారు. తను ఈ మధ్యకాలంలో విద్యార్థులు పల్లెల నుండి వచ్చి పట్టణాల్లో హాస్టల్లో ఉంటూ తల్లితండ్రులకు దూరంగా ఉండటం వల్ల వ్యసనాలకు అలవాటుపడి తల్లితండ్రులకు ఆలస్యంగా అతను తెలిసి తీవ్ర వేదన చెందుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులను ఉద్దేశిస్తూ కేవలం మిత్రులతో కలిసే పార్టీలకు దూరంగా ఉండాలని సూచించారు. కావున విద్యార్థులందరు మాదకద్రవ్యాల జోలికి వెళ్ళకుండా తమ భవిష్యత్తును ప్రగతి పథం వైపు తీర్చిదిద్దుకోవాలని కోరారు. అనవసర ఆర్భాటాలకు అలవాటు పడడం వల్ల ఆర్థిక అవసరాల కోసం డ్రగ్స్ అమ్మకందారుల వలలో పడి వారు కూడా వారికే తెలియకుండా గంజాయి విక్రయదారులుగా మారుతున్నారని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి ఎలాంటి వ్యసనాలకు లోనుకాకుండా కష్టపడి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశించారు. అలాగే గంజాయి అమ్మడమే కాదు సేవించడం కూడా నేరమని, వారికి ఏడాది పాటు శిక్ష పడే అవకాశముంది అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి, అనంతపురము రామమోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు తమ ఆలోచనలు డ్రగ్స్ వైపు మళ్లించకుండా చదువు పై ఏకాగ్రత పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఎన్ఫోర్స్మెంట్), అనంతపురము అయిన శ్రీ రామ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు తమ పర్సనాలిటీ లో సెల్ఫ్ కంట్రోల్ అలవాటు చేసుకోవాలని, వ్యసనాల జోలికి వెళ్ళకుండా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ షారోన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల శరీరంలో జరిగే దుష్ప్రభావాలు తెలుపుతూ కళాశాల నందు యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేశామని విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్ నాయక్, అనంతపురము ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, అనంతపురము సబ్ ఇన్స్పెక్టర్లు జయనరసింహా, జాకీర్ హుస్సేన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు..3%ఖ

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు

# జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడిగా కుష్బు కొఠారి బాధ్యతల స్వీకరణ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డి.డి (ఎఫ్.ఏ.సి)గా కుష్బు కొఠారి మంగళవారం స్థానిక జిల్లా కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎఫ్ఏసి డి.డిగా , డిటిడబ్ల్యూవో విధులు నిర్వహిస్తున్న బి.రామాంజినేయులు సోమవారం రిలీవ్ కావడంతో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివనారాయణశర్మ సాంఘిక సంక్షేమ శాఖ డి.డి కుష్బు కొఠారికి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతల స్వీకరణ అనంతరం డి.డి కుష్బు కొఠారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ ద్వారా ఆయా వర్గాల ప్రజలకు, విద్యార్థులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన విద్య, వసతి సౌకర్యాలు, ప్రభుత్వ మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సహకారంతో ఎప్పటికప్పుడు పెండింగ్ ఫైళ్లు ఉండకుండా పరిష్కారిస్తానని తెలిపారు.

## జర్మన్ లాంగ్వేజి కోర్సులో ఉచిత శిక్షణ

**-బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసుకున్న ఎస్సీ,ఎస్టీ యువతులకు సదావకాశం**

**- జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డి.డి కుష్బు కొఠారి**

బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి ప్రావీణ్యం పొందిన ఎస్సీ,ఎస్టీ యువతులకు జర్మనీ వంటి దేశాలల్లో మెరుగైన ఉద్యోగ అవకాశాల కల్పన కోసం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా రాష్ట్రంలోని శిక్షణ కేంద్రాల్లో జర్మనీ ల్యాంగ్వేజి కోర్సును ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు, ఈ సదావకాశాన్ని జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ యువతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డి.డి కుష్బు కొఠారి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో సాంఘిక సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమ శాఖతో ఒప్పందం కుదుర్చుకుని రాష్ట్రంలోని విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి కేంద్రాల్లో మూడు శిక్షణ కేంద్రాలల్లో 150 మందికి, ఒక్కొక్క కేంద్రంలో 50 మంది చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. ఒక్కొక్క శిక్షణ కేంద్రంలోని 50 మంది శిక్షణలో కూడా 25మంది ఎస్సీ యువతులకు, 25 ఎస్టీ యువతులను 8 నుండి 10 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణకు బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి రెండు సంవత్సరాలు క్లినికల్ అనుభవం కలిగిన ఎస్సీ,ఎస్టీ మహిళలు లేదా జిఎంఎన్ నర్సింగ్ పూర్తి చేసి మూడు సంవత్సరాలు క్లినికల్ అనుభవం కలిగిన ఎస్సీ,ఎస్టీ యువతులు అర్హులన్నారు. శిక్షణకు ధరఖాస్తు చేసుకున్న యువతుల వయస్సు 35 సంవత్సరాలు మించరాదన్నారు. శిక్షణాకు దరఖాస్తు చేసుకునే ఎస్సీ,ఎస్టీ యువతులు ఆధార్‌కార్డు, కుల ధృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్, నర్సింగ్ డిగ్రీ సర్టిఫికెట్ కాఫీ, కిన్లికల్ అనుభవ దృవపత్రం, ఏపీ స్టేట్ నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. జర్మనీ ల్యాంగేజిలో శిక్షణ అనంతరం బి2స్థాయి పరీక్ష ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఎస్సీ,ఎస్టీ యువతులకు జర్మనీ ల్యాంగేజిలో ధరఖాస్తు చేసుకుని ఎంపికైన వారికి తిరుపతి జిల్లాలోని గిరిజన భవన్ (బైరెగిపట్టెడ)లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హులైన, ఆసక్తి గల యువతులు ఏకీకృత ధరఖాస్తులను స్కాన్ చేసి dd.sw.antp@gmail.com కు మెయిల్‌కు పంపించాలని కోరారు. హార్ట్ కాపీలను జిల్లా దామోదర సంజీవయ్య భవన్‌లోని షెడ్యూల్డ్ కులాల సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయంకు పంపించాలని కోరారు. మరింత సమాచారం కోసం సెల్ నెం. ఆంజినేయులు సెల్ నెం. 9963296433కు సంప్రదించాలని తెలిపారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌లో ఏర్పాట్లను పూర్తి చేయాలి..

**జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మరియు డైరెక్టర్ ఆర్ . టి .ఐ.హెచ్.**




**అనంతపురం విద్య మేజర్ న్యూస్** జేఎన్టీయూలో ఏర్పాటు చేసినరతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సెంటర్ అతి త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని విధాలా ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్, రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ డైరెక్టర్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ తో కలిసి అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు జరిగిన పనుల గురించి సమీక్షించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను త్వరలో ప్రారంభించడంజరుగుతుందనితెలిపారు విద్యార్థుల తరగతి గదులు, కాన్ఫరెన్స్ హాల్, ఇతర గదులనుపరిశీలించారు. సెంటర్ లో అవసరమైన మేరకు మౌలికసదుపాయాలతో పాటు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను ఏర్పాటు చేయాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే బోర్డు సమావేశం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, టాస్క్ ఫోర్స్ బృందంతో ఎం ఎస్ ఎం ఈ సమావేశం నిర్వహణ ను జిల్లా పరిశ్రమల శాఖ, గ్రామ వార్డు సచివాలయ సమన్వయకర్త తదితర అధికారులతో సమన్వయం చేసుకోవాలని స్కిల్ డెవలప్మెంట్ అధికారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఓ.ఎస్. డి .దీప్తి, ఆర్.అండ్.బి. ఎస్.ఈ మురళీకృష్ణ, డిఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, ఉద్యాన శాఖ డిడి ఉమాదేవి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ఆర్.అండ్.బి జెఈ బాల కాటమయ్య, హార్టికల్చర్ అధికారి రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులతోనే

# అధిక దిగుబడులు

**-రైతుల సమావేశంలో ఏడీఏ శైలజా కుమారి**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఆధునిక పద్ధతుల ద్వారా సాగులో మెళకువలు పాటిస్తే సమయం తో పాటు డబ్బు ఆదా అవుతుందని, అధిక దిగుబడులు కూడా పొందవచ్చని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడీఏ) శైలజా కుమారి అన్నారు. పట్టణం పరిధిలోని పైతోట కాలనీలో ఏఓ అహమ్మద్ భాష ఆధ్వర్యంలో మంగళవారం రైతుల తో ఏర్పాటు చేసిన యాజమాన్య పద్దతులపై శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చీడ పీడల నివారణకు పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి ఆమె వివరించారు. వేరుశనగ సాగు చేసే రైతులు అంతర్ పంటగా కంది, ఆముదం వేసుకోవాలని సూచించారు. తద్వారా చీడపీడలు తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మనోజ్, ఎంపీఈఓ షామిలి మరియు రైతులు పాల్గొన్నారు.

# వ్యాస జయంతిని అధికారికంగా నిర్వహించాలి

### మంత్రి కొల్లు రవీంద్ర కోరిన బెస్త సంఘం నాయకులు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** వేద వ్యాస జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జిల్లా బెస్త సేవా సంఘం నాయకులు ఎక్సైజ్, గనులు, భూగర్భ మంత్రి కొల్లు రవీంద్రను కోరారు. ఈ మేరకు ఇటీవల జిల్లా పర్యటనకు మంత్రి వచ్చిన సందర్భంగా.. రాప్తాడు ఎమ్మెల్యే సునీతమ్మ, హిందూపురం ఎంపీ పార్థసారథి సమక్షంలో జిల్లా బెస్త సేవా సంఘం గౌరవ అధ్యక్షులు మేక చంద్రబాబు నాయకత్వంలో సంఘం నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహా పురుషులు, జాతీయ నాయకుల జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. అదే తరహాలో బెస్త కులస్తుల ఆరాధ్యుడు, వేదాల సారాన్ని సామాన్యులకు అందించిన ఆది గురువు వేదవ్యాస మహర్షి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. నగరంలోని విద్యుత్‌నగర్ సర్కిల్‌లో వేద వ్యాసుడి విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని, ప్రభుత్వమే వ్యాస మహర్షి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా బెస్త సేవా సంఘం గౌరవాధ్యక్షులు మేకా చంద్రబాబు, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ రాంప్రసాద్, ఓడిసి మాజీ ఎంపిపి ఇస్మాయిల్, బిసి సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు, టీడీపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి జశ్వంత్ వ్యాస్, సింగనమల బిసి సెల్ అధ్యక్షుడు బెస్త నారాయణ స్వామి, బెస్త సంఘం నాయకులు వెంకీ, శంకర్, పేపర్ శీనా, పవన్, దుర్గా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# తాటిచెర్ల, సాములదొడ్డి గ్రామాలల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం తాటిచర్ల, సోములదొడ్డి గ్రామాల్లోని రైతు సేవా కేంద్ర పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏవో ఏ. వెంకట్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ చేసే రైతులు వేరుశనగలో విత్తన శుద్ధి ఇమిడా క్లోప్రిడ్ ఎం-45 తో విత్తన శుద్ధి చేసుకున్నచో 60 రోజుల వరకు రసం పీల్చు పురుగుల ఉధృతిని, మచ్చ తెగులును తెగులును, వేరు కుళ్ళు తెగులను అరికట్టవచ్చునని రైతులకు సూచించారు. వేరుశెనగతో పాటు కంది, ఆముదము పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఉద్యాన విస్తరణ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యానశాఖ ద్వారా ఎస్సీ ,ఎస్టీ రైతులకు నూరు శాతం సబ్సితో అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సోములదొడ్డి గ్రామ రైతు భరోసా కేంద్రంలో సమాచార హక్కు చట్టం 2005 పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మల్లికార్జున, హెచ్ఈవో గంపరాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేద్దాం

**- పోస్టర్ల విడుదల**



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవిల ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి డిసిపిఓ మహేష్, ప్రొటెక్షన్ ఆఫీసర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం సిడిపిఓ సుధా వరలక్ష్మి, లేపాక్షి మండల ప్రజా పరిషత్ అధికారి నరసింహ మూర్తి,తహసిల్దార్ సౌజన్య లక్ష్మి బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మండల, గ్రామస్థా యిలో బాల్య వివాహ నిరోధక కమిటీలు, బాలల హక్కుల పరి రక్షణ కమిటీ సభ్యులు చైర్పర్సన్ అయినా 11 సచివాలయాల కమిటీ లకు బాల్య వి వాహ నిషేధ చట్టం 2006, బాలల పై లైంగిక వేధింపుల నిషేధ చట్టం 2012, ఏపీ మోడల్ రూల్స్ జీవో ఎంఎస్ నెంబర్ 31,39 మరియు గ్రామస్థాయి బాల్య వివాహ నిరోధక కమిటీల బాధ్యతలు గురించి ప్రొటెక్షన్ ఆఫీసర్ నాగలక్ష్మి అవగాహనను కల్పిం చారు. సిడిపిఓ వర లక్ష్మి బాల్య వివాహ నిర్మలనలో కమిటీ బాధ్యతలను వివరిం చారు. మండల స్థాయి అధికారులంతా బాల్య వివాహాల నిర్మూలన కమిటీలు, బాలల రక్ష ణ కమిటీలు బలోపే తానికి అందరూ బాధ్యత తీసుకోవా లని ఈ కమిటీలు గ్రామస్థాయి నందు ప్రతినెల నిర్దేశించిన సమయంలో సమా వేశంలో జరిగినప్పుడే బాల్యవివాహాలు, బాలల చట్టాల అమలుకు అవకాశం ఉంటుందన్నారు. బాల్యవివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ స్వాములు కావాలని పిలుపు నిచ్చారు. చివరగా బాల్య వివాహాల నిర్మూలన, చట్టాలకు సంబంధించి ఒక గోడ పత్రికను బాలల సంరక్షణ విభాగం వారు ఆవిష్క రించారు. స్థానిక ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, జయమ్మ, సోషల్ వర్కర్ వనజాక్షి, శిశు గృహ మేనేజర్ సునీత, కౌన్సిలర్ శివ లత, ఆర్డబ్ల్యూఎస్ మేఘన, గ్రామపంచాయతీల కార్యదర్శులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# సూపరింటెండెంట్ ను కలిసిన సిజేరియన్ పర్యవేక్షణ కమిటీ

**అనంతపురం, మేజర్ న్యూస్,** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం ను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో జరిగిన సిజేరియన్ ఆపరేషన్ల పర్యవేక్షణ కమిటీ మంగళవారం మధ్యాహ్నం కలిశారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులలో జరుగుతున్న సిజేరియన్ ఆపరేషన్ల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నివేదికను అందించాలని సూచించిన నేపథ్యంలో సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన ప్రత్యేక కమిటీ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నీరజ, డాక్టర్ రమేష్, డి పి హెచ్ ఎన్ ఓ వీరమ్మ, డిప్యూటీ ఎస్ఓ ప్రసాద్ లు కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో జరిగిన సిజేరియన్ ఆపరేషన్ల వ్యవహారంపై వారు సమగ్ర విచారణ జరపనున్నారు. సిజేరియన్ ఎన్ని ఆపరేషన్లు నిర్వహించారు వాటికి ప్రధాన కారణం ఏంటి వంటి సమగ్ర నివేదికను వారు అందించనున్నారు.



# అంబేద్కర్ గురుకులాల్లో ఇంటర్మీడియెట్ ఆర్ట్స్ గ్రూపుల్లో ప్రవేశాలకు సంప్రదించండి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురము జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో ఆర్ట్స్ గ్రూపులైన సీఈసీ, హెచ్ఈసీ, ఎంఈసీ కోర్సుల్లో బాలికలకు నేరుగా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ కె.జయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన బాలికలు తమ తల్లితండ్రులతో కలసి ఉరవకొండ, నల్లమాడ, బ్రహ్మసముద్రం పాఠశాలలకు వెళ్లి ప్రిన్సిపల్స్‌ను నేరుగా ఒరిజినల్ సర్టిఫికెట్లను అందచేసి సీట్లు పొందాలని కో ఆర్డినేటర్ జయలక్ష్మి తెలియజేశారు.

# హరిహర వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా నేడు కదిరిలో బైక్ ర్యాలీ



**కదిరి, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విజయవంతం అవ్వాలని నేడు కదిరి పట్టణంలో మధ్యాహ్నం 3 గంటలకు ఆర్ అండ్ బి బంగ్లా నుండి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ ఇంచార్జ్ భైరప్రసాద్, కుటాల లక్ష్మణ్ తెలిపారు. మంగళవారం సినిమా విజయవంతం కావాలని కోరుతూ జనసేన నాయకులు పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున కొబ్బరికాయలు కొట్టారు. ఈ బైక్ ర్యాలీలో పెద్ద ఎత్తున నాయకులు తో పాటు మెగా అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో పట్టణ రూరల్ , మండల కన్వీనర్లు పార్టీ నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ఎలక్ట్రిక్ స్కూటర్ షాపులో పేలిన బ్యాటరీ..



**పరిగి మేజర్ న్యూస్:** మీరు వినే ఉంటారు, అప్పుడప్పుడూ మొబైల్ బ్యాటరీ పేలిపోయి గాయాలవుతుంటాయి. అలాగే ఈవీలలో బ్యాటరీలు కూడా పేలిపోతూ ఉంటాయి. అందువల్ల మనం ఈవీ కొనేటప్పుడు.. అందులో బ్యాటరీ సక్రమంగా పనిచేయకపోతే ఇలాంటి పరిణామాలే చోటు చేసుకుంటారు దాని ఉదాహరణ పరిగి మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి పరిగి మండలం కోడిగేనహళ్లి పంచాయతీ పక్కన మెయిన్ రోడ్డులో ఉమా మోటార్స్ ఇవి ఎలక్ట్రికల్ షాప్ 5అక్టోబర్2022 సంవత్సరంలో గొప్పగా ప్రారంభించారు అయితే ఇటీవిలే ఊట్కూరుకు చెందిన ఒక వ్యక్తి తన ఎలక్ట్రికల్ స్కూటీకి బ్యాటరీ ఎక్కడ లభించకపోవడంతో కాలువపల్లికి చెందిన ఆనంద్ ఆచారిని సంప్రదించారు. పాత బ్యాటరీ ని తీసుకొని రా అని చెప్పగా షాప్ లో చార్జింగ్ పెట్టి ఒక 20 నిమిషాలు క్లోజ్ చేశారు అంతలో పెద్ద శబ్దాలతో బ్యాటరీ పేలి లోపల ఉన్న మరికొన్ని వాహనాలకు కొంతమేరకు నష్టం వాటిల్లిందని అదేవిధంగా కొన్ని చీరలు కూడా నిప్పంటుకున్నాయని తెలిపారు.

# ఆషాడం లో అనంత పద్మనాభుని కళ్యాణం



**అనంతపురం, మేజర్ న్యూస్,** పవిత్ర చాతుర్మాస సందర్భంగా సాయి ట్రస్ట్ అద్యక్షుడు డా.విజయసాయి కుమార్ 18వ చాతుర్మాస దీక్షలో భాగంగా చతుర్మాసం లోని 8 ద్వాదశి లలో 8 విశేష కళ్యాణాలను నిర్వహించదలచారు. అందులో భాగంగా ఆషాడ ద్వాదశి నాడు ఈ దినం గోదా దేవి జయంతిని పురస్కరించుకొని గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణాన్ని తోపోవనం లోని శివశక్తి సాయి దేవాలయం లో నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం అనంత పద్మనాభ స్వామి వారి సుప్రభాత సేవ తో ప్రారంభమై అనంతరం అభిషేకం,విశ్వక్షేన ఆరాధన గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణాన్ని మనూరు నాగరాజు స్వామి పర్యవేక్షణలో సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ నిర్వహించారు. అనంతరం ప్రసాద వినియోగం, ప్రభుత్వ ఆసుపత్రి, వివిధ ప్రాంతాలలో నారాయణ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ ధర్మకర్త శ్రీరాములు, దేవేంద్ర, రాఘవేంద్ర, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాప్తాడును పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం





**-పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకురావడమే లక్ష్యం.. ఎమ్మెల్యే పరిటాల సునీత**

**రైతులకు సబ్సిడీ డ్రోన్ అందజేసిన ఎమ్మెల్యే సునీత**

**రాప్తాడు మేజర్ న్యూస్:** రానున్న నాలుగేళ్లలో రాప్తాడు మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మంగళవారం రాప్తాడు మండలం హంపాపురం గ్రామంలో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. పూల బొకేలు, పూలహారాలను తీసుకురావద్దని ఇప్పటికే ఎమ్మెల్యే కార్యాలయం విజ్ఞప్తి చేయగా.. గ్రామస్థులు వాటి స్థానంలో పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోట్ బుక్స్, పెన్నులు తీసుకొచ్చారు. వాటిని ఎమ్మెల్యే సునీతకు అందజేయగా స్థానిక పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో వ్యవసాయశాఖ ద్వారా అన్నదాత రైతు సేవా సంఘం వారికి 8లక్షల సబ్సిడీతో డ్రోన్ ను అందజేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. డ్రోన్ ద్వారా పొలాలకు మందుల పిచికారి చేసే విధానాన్ని ఎమ్మెల్యే సమక్షంలో రైతులకు వివరించారు. అనంతరం రూ 50లక్షల ఎన్ఆర్ఈజీఎస్, మండల, పంచాయతీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం ఆమె గ్రామంలో ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఏడాది కాలంలోనే ఇన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని.. రానున్న నాలుగేళ్లలో ఇంకా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చూస్తారన్నారు. ముఖ్యంగా రాప్తాడులో ఇప్పటికే జాకీ పరిశ్రమను వైసీపీ నాయకులు కమీషన్ల కోసం వెళ్లగొట్టారన్నారు. అందుకే ఆ పరిశ్రమ స్థానంలో రేమాండ్స్ పరిశ్రమను తీసుకొచ్చామన్నారు. ఇలాంటి పరిశ్రమలు మరిన్ని తీసుకొస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు. అనంతరం గ్రామస్తులు గ్రామంలో నుంచి చిగిచెర్ల - ధర్మవరం లింక్ వరకు ఉన్న మట్టి రోడ్డు స్థానంలో తారు రోడ్డు వేయించమని విజ్ఞప్తి చేయగా త్వరలోనే తారు రోడ్డు వేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప , ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు , సహకార సంఘం అధ్యక్షులు మరోరు గోపాల్ , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కిష్ట ,ఎంపీడీవో విజయలక్ష్మి , తాసిల్దార్ విజయ్ కుమారి , ఎంపీటీసీ రవి , తెదేపా నాయకులు నంబూరు ప్రతాప్ , నంబూరి రమణ , సోమర నారాయణస్వామి , మధు, యోగేంద్ర ,వెంకీ, ధనలక్ష్మి కార్యకర్తలు పాల్గొన్నారు .

# డివిడిబిఎస్ చిన్మయ విద్యాలయంను సందర్శించిన ఎస్ పి ఎఫ్, ఐజి

**హిందూపురం మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలోని డీ వి డి బి ఎస్ చిన్మయ విద్యాలయ పూర్వ విద్యార్థి డాక్టర్ సి ఎం త్రివిక్రమ్ వర్మ ఐపీఎస్, వారి కుటుంబ సభ్యులతో మిత్రులతో కలిసి పాఠశాలను సందర్శించారు,




చిన్మయ విద్యాలయ హిందూపుర్ పూర్వ విద్యార్థి ప్రస్తుతం ఐపీఎస్ అధికారిగా సేవలందిస్తున్న త్రివిక్రమ్ వర్మ తమ కుటుంబసభ్యులతో కలిసి తమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల వార్షికాలు, జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ పాఠశాల మొత్తం కలిగే తిరుగుతూ తాను చదువుకున్న తరగతి గదిలో కాసేపు మిత్రులతో కలిసి కూర్చొని ఎంతో ఉల్లాసంగా గడిపారు.

తాను చదువుకున్న పాఠశాల చాలా సంవత్సరాల తర్వాత చూడటం ఆనందంగా ఉందని చెప్పారు. ఈ సందర్శన సందర్భంలో త్రివిక్రమ్ వర్మ గారి పాత తరగతి మిత్రులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై పాత జ్ఞాపకాలను పునఃస్మరించుకున్నారు. పూర్వ విద్యార్థి ఐపీఎస్ స్థాయికి ఎదగడం పాఠశాలకి గర్వకారణమని వారు పేర్కొన్నారు. పాఠశాల ఆడిటోరియంలో 9 10 తరగతుల విద్యార్థులతో ఆయన కాసేపు ముచ్చటించారు, వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు విద్యార్థులు నిరంతరం చదువుపై ఏకాగ్రతను ఉంచాలని చరవాణిలకు దూరంగా ఉండాలని సామాజిక మాధ్యమాలలో వచ్చే రీల్స్ వంటి వాటికి కాస్త దూరంగా ఉండాలని అది మన పూర్తి సమయాన్ని తినేసిందని అన్నారు, చూస్తున్న కొద్ది అవి వస్తూనే ఉంటాయని వాటికి చూడడానికే పూర్తి మన సమయాన్ని కోల్పోతామని అన్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ, విద్యాలయ మేనేజ్మెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

# నాటు సారా పూర్తి నిర్మూలనకు చర్యలు చేపట్టండి..

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్**ఉమ్మడి జిల్లాలో నాటు సారా పూర్తిస్థాయి నిర్మూలనకు చర్యలు చేపట్టాలని ఉమ్మడి జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నాగమద్దయ్య , మంగళవారం పుట్టపర్తి లోని ఎక్సైజు సూపరింటెండెంట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాటు సారా నిర్మూలన కార్యక్రమం నవోదయం 2.0 పై సూక్ష్మంగా సమీక్షించారు, పుట్టపర్తి జిల్లాలో 53 నాటు సారా ప్రభావిత గ్రామాల్లో 52 గ్రామాలు ఇప్పటికే నాటు సారా రహిత గ్రామాలుగా ప్రకటించబడ్డాయనీ.మిగిలిన ఒక్క గ్రామమైన నారసింపల్లి తాండ ను ఈ నెలాకారులోపు పెండింగ్ లో ఉన్న అరెస్టులను మరియు బైండోవర్లు లను పూర్తిచేయాలని నాటు సారా రహిత గ్రామముగా చేయాలని ఆదేశించారు.మిగిలిన అన్ని స్టేషన్లలో గ్రామాలలో పాత ముద్దాయిల పై నిఘా ఉంచి నిరంతర దాడులు చేసి నాటు సారాయి నిర్మూలనకు వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాటు సారా కేసులో అరెస్టు కావాల్సిన ముద్దాయిలను వెంటనే అరెస్టు చేయాల్సిందిగాసూచించారు .ఇప్పటికే నాటు సారా రహిత గ్రామాలుగా ప్రకటించబడ్డ గ్రామాల్లో నిరంతర నిఘా పెట్టాలని మళ్ళీ నాటుసారా నేరాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ గోవింద నాయక్ గారు,అసిస్టెంట్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహులు మరియు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ పాల్గొన్నారు.మరియు 2021 సంవత్సరములో నమోదు చేయబడిన క్రైమ్ నెంబర్ 36/2021 కేసులో కర్ణాటక మద్యం పాకెట్స్ తో పట్టుబడినటువంటి పెడ బల్లి గ్రామానికి చెందిన వదిత్య లక్ష్మి బాయి, భర్త పేరు గోవింద్ నాయక్ ముద్దాయి పై నేరము రుజువు కావడం తో రాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జ్ పుట్టపర్తి సదరు ముద్దాయికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష మరియు రెండు లక్షల రూపాయలు అపరాధ రుసుము విధించడం అయినది. రెండు లక్షల రూపాయలు చెల్లించని పక్షంలో మరొక నెల కారాగారం శిక్షణ అనుభవించాల్సిందిగా తీర్పును వెలువరించినారు ఇందు సాక్షులైన ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ పల్లా గోపాల్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ నాగభూషణం, పెడబల్లి మహిళా పోలీస్ ప్రియాంక సరైన సాక్ష్యం చెప్పడం వల్ల పై ముద్దాయికి శిక్ష విధించడం అయినది. ఈ విషయాన్నీ పుట్టపర్తి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపినారు.



# సిఐను సన్మానించిన గ్రామ పెద్దలు



**రాప్తాడు మేజర్ న్యూస్ :** రాప్తాడు గ్రామంలో మొహరం పండుగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించిన సిఐ శ్రీహర్షను రాప్తాడు గ్రామ పెద్దలు మంగళవారం ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మొహరం పండుగలలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో ప్రజలు పండుగ జరుపుకునేలా చర్యలు తీసుకున్న శ్రీహర్షకు,సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పంపు కొండప్ప , గంజి చిట్టి రాముడు , పంపు నారాయణ ,తలారి శివ , ఎల్ఐసి వెంకట రాముడు, ముదగ నాగభూషణ , కుమ్మర మల్లి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గంగమ్మ బోనాలు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** నగర శివారులోని ఐలమ్మ కాలనీలో ఉన్న గంగమ్మ గుడి వద్ద బోనాలు రజకులు మంగళవారం ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ కాలనీ గంగమ్మ గుడి ప్రాంతంలో ఆషాడ మాస%శీ%లో బోనాల పండుగ కాలనీ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. బోనాలను మహిళలు భక్తిశ్రద్ధలతో తయారుచేసి డప్పు వాయిద్యాలతో, మేళ తాళాలతో ఊరేగింపుగా వెళ్లి గంగమ్మ దేవాలయంలో ఉన్న అమ్మవారికి నైవేద్యం సమర్పించి బోనాల మొక్కులు చెల్లించి ప్రజలందరూ ఆరోగ్యంతోను సిరి సంపదలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సి.వి. హరికృష్ణ, కాలనీ సిపిఐ కార్యదర్శి నాగరాజు,దేవాలయం అధ్యక్షుడు చిన్న నారాయణస్వామి కాలనీ నగర అధ్యక్షుడు భూషణ, శీన, ఆదినారాయణ, సంజీవులు, లక్ష్మీనారాయణ, ఓబులేష్ మారుతితదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీ ఎంపిక చేసుకోండి

**బిఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు**

**అమరాపురం, మేజర్ న్యూస్:** స్థానిక మండల కేంద్రంలోని అంబేద్కర్ స్మృతి వనం నందు ముమ్మరంగా క్షేత్రస్థాయిలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎంపిక చేసుకోవాలని ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు నాగోనపల్లి ఎం.శివ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు ఆర్.సురేష్ రుద్ర పోగు, జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు మరియు జిల్లా గౌరవ అధ్యక్షులు నరసింహులు ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎంపిక ముమ్మరం చేయాలని మరియు ఆగస్టు 17న పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని మాదిగ మహాసభకు మందా కృష్ణ మాదిగ హాజరవుతారని అందుకుగాను ఆగస్టు17 లోపు జెండా దిమ్మెలు కట్టి జెండా ఆవిష్కరణ చేయాలని మండలంలోని అన్ని గ్రామాల దళితవాడలో ఈ కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.



## కరువు సీమ నేల దాహార్తి తీర్చడానికి

# ప్రభుత్వం కట్టుబడి ఉంది

### పరిటాల శ్రీరామ్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** చాలినంత మేరా సాగు నీటి సౌకర్యం లేని, వర్షాభావ పరిస్థితి గల కరువు సీమ సాగుభూములు, ప్రజల దాహార్తి తీర్చడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి హంద్రీనీవా కాలువ పనులను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎనుములవారిపల్లి, మలకవేమల సమీపాన జరుగుతున్న హంద్రీనీవా కాలువ పనులను పరిటాల శ్రీరామ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివృష్టి అనావృ ష్టిలు, వర్షాభావ పరిస్థితి కలిగి కరువు సీమగా పేరుగాంచిన రాయలసీమ ప్రాంతం లో 80శాతం పైగా రైతులు వ్యవసాయ ఆధారంగా జీవనం సాగిస్తున్నారని, ఈ రైతాంగ సమగ్ర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం హంద్రీనీవా కాలువ పనులను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, నిర్దేశిత సమయం లోగా పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యాచరణ, అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కరువు సీమలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడానికి ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. మండల పరిధిలోని అన్ని చెరువులకు, చెక్ డ్యాములకు, యోగ వేమన రిజర్వాయర్ లను హంద్రీనీవా నీటి ద్వారా నింపడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం మండలం లోని యోగివేమన రిజర్వాయర్ తో పాటు పలు చెరు వులకు నిరంధించ డానికి హంద్రీనీవా కాలువ నిర్మాణంలో భాగంగా రెండు గేట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా సానేవారిపల్లి చెరువు మద్దిలేరు వంక ద్వారా యోగివేమన రిజర్వాయర్ కు, పలు చెక్ డ్యాములకు నీరు అందించడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. అలాగే మార్గమధ్యం లోని ఇతర ప్రాంతాల చెరువులు, చెక్ డాములకు కుంటలకు మరికొన్ని ప్రాంతాలకు నిరంధించడానికి రైతుల వినతి మేరకు అదనంగా మరో రెండు గేట్లు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టామని ఈ విషయమై ఉన్నతాధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. ఈ విషయమై జల వనరుల శాఖామంత్రి తో పాటు హంద్రీనీవా ఉన్నత అధికారులతో మాట్లా డటం జరుగుతుందన్నారు. ముదిగుబ్బ మండలం లో సాగు, తాగునీటి సమస్య దశాబ్దాలుగా నెలకొని ఉంది అన్నారు, గత వైకాపాలనలో వీటిపై ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు సాగుతూ ఆగు నీరు సమస్య పరిష్క రిస్తామన్నారు. హంద్రీ నీవా కాలువ లైనింగ్ ద్వారా స్థానిక పొలాలకు వీరందకొం డ పోయే ప్రమాదం ఉందంటూ రైతులు తమ ఎదుట తమ అనుమానాలు వ్యక్తం చేశారని వాటిని తీర్చేలా చెరువులు, కుంటలకు అదనంగా నీరు అందించడానికి మరో రెండు గేట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలి పారు. ఈ ప్రాంతంలో వీలైనంత ఎక్కువ చెరువులకు, భూములకు సాగునీరు అందించడానికి, దశాబ్దాలుగా నెలకొన్న తాగునీటి సమస్య తీర్చడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర్, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రమేష్ బాబు, మాజీ మండల కన్వీనర్ సీనియర్ నాయకులు అశ్వర్థరెడ్డి, కోట్ల బాబి, తుమ్మల సూరి, నరసింహ యాదవ్, రాళ్ల అనంతపురం గోపాల్ రెడ్డి, నారాయణ స్వామి, అశోక్, ఉత్తమ నాయుడు, ఇరిగేషన్ శాఖ, హంద్రీనీవా శాఖ అధికారులు, పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహంలో మెరుగైన సౌకర్యాలకు ఎమ్మెల్యే శ్రావణి శ్రీ కృషి



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన బాలికల వసతి గృహం చుట్టూ పిచ్చి మొక్కలు కంపచెట్లు పెరిగి అధ్వానంగా వుండేది. వాటిని తొలగించి శుభ్రం చేయించడంతో పాటు బాలికల వసతి గృహంనకు సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మండల అధికారులకు తెలియజేశారు. ఈనెల 18న ఏంపీడీఓ కార్యాలయంలో మండల అధికారులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న వసతి గృహాన్ని పేద విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలతో విద్యనందించాలనే లక్ష్యంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్లి వారి ఆదేశాలతో శింగనమల మండల కేంద్రంలో వసతి గృహాన్ని ప్రారంభించినట్లు తెలియజేశారు. వసతి గృహంలోని ప్రతి సమస్యను పరిష్కరించడంతో పాటు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు.అందులో భాగంగా వసతి గృహం చుట్టూ వున్న పిచ్చి మొక్కలు,కంపచెట్లను మహాత్మా గాంధీ ఉపాధి శ్రామికులతో తొలగించినట్లు అధికారులు తెలియజేశారు.



## ప్రజా పోరాటానికి స్ఫూర్తి

# అచ్యుతానందన్ జీవితం

### సిపిఎం, సిపిఐ నాయకులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** వి ఎస్ అచ్యుతానందన్ జీవితం ప్రజా పోరాటానికి స్ఫూర్తిదాయకమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణస్వామి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి సావిత్రి పేర్కొన్నారు.కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ వి ఎస్ అచ్యుతానందన్ మృతికి సంతాపం గా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక టవర్ క్లాక్ వద్ద నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అచ్యుతానందన్ చిత్రపటానికి సిపిఎం, సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేరళ రాజకీయ చరిత్రలో వి.ఎస్.అచ్యుతానందన్ కు ప్రత్యేక స్థానం ఉందని,ఆయన జ్ఞాపకాలను,చూపిన బాట నేటి తరానికి స్ఫూర్తి గా తీసుకోవాలని కోరారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేయడం అచ్యుతానందన్ ప్రత్యేకత అన్నారు. ఆయన చూపిన బాటలో నేటి తరం పయనించడమే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ నాగేంద్ర కుమార్, ఎం. కృష్ణ మూర్తి, బాల రంగయ్య, నగర కార్యదర్శి వి. రామిరెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు కేశవరెడ్డి, నగర సహాయ కార్యదర్శి రమణయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాగమణి, కె భాస్కర్,వై. వెంకటనారాయణ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సురిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని బ్రాహ్మణ వీధి నందు పదవ క్లస్టర్, కో క్లస్టర్ వి. యన్. గంగప్ప ఆధ్వర్యంలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీలను వివరించారు. తల్లికి వందనం, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, పింఛన్లు, నిద్ర పథకాలపై ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 231 బూత్ కన్వీనర్ జి నాగరాజు, మండల మైనార్టీ అధ్యక్షుడు గౌస్ బాషా, మహమ్మద్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.





## కేంద్ర ప్రభుత్వం ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్ఏ ని రెన్యువల్ చేయాలి

### కల్యం గ్రామంలో వినూత్న నిరసన

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** మండలంలోని కల్యం గ్రామంలో ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రెన్యువల్ చెయ్యాలని కోరుతూ మంగళవారం విద్యార్థుల చేత ఉత్తరాలు రాయించడం రాయచడం జరిగిందన్నారు.. అనంతరం ఆర్డిటి ఉపాధ్యాయుడు రంగనాథ్ మాట్లాడు తూ అనంతపురం జిల్లాలో ఎంతోమంది నిరుపేదలును ఆదుకున్న ఆర్టిటి సమస్త కు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏని కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని పేదల ఆపన్నా అస్తిగ పేరు గుర్తింపు పొందిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ను (ఆర్డిటి) సేవలను గుర్తించి త్వరలోనే రెన్యువల్ చేయాలని కోరుతూ ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల ఎదుట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు స్కూలు ఉపాధ్యాయులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ రైతులకు భూమి రికార్డులు అందించాలని సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గం లోని పుట్లూరు మండలం అరకటవేముల గ్రామంలో 1999లో భూమిలేని ఎస్సీ రైతులకు ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి ప్రతి రైతుకు రెండు ఏకరాలను పంపిణి చేసిందని మండల కార్యదర్శి పెద్దయ్య తెలియజేశారు. ప్రభుత్వం అందించిన 69 మంది రైతులకు ఏటువంటి భూమి రికార్డులు అందించలేదని తెలియజేశారు. 2004లో డాక్టర్ వైయస్ఆర్ ముఖ్య మంత్రి అయిన వెంటనే ఎస్సీ భూముల సంబంధిత అప్పులు రద్దు చేశారని తెలిపారు.అయితే ఎస్సీ రైతులకు సంబంధించిన భూ రికార్డులు ఎస్సీ కార్పొరేషన్ లో ఉండడంతో ఎస్సీ రైతుల కోసం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కి విన్నవించగా 2023లో 55 మంది రైతులకు భూమి పత్రాలు అందించారని అన్నారు. మిగిలిన14 మంది రైతులు అరకటవేముల రెవెన్యూ పొలంలోని సర్వే నెంబర్లు 285,286,293 సంబంధించిన భూ పత్రాలు ఎస్సీ కార్పొరేషన్ అధికారులు వేంటనే అందించాలని కోరారు.రికార్డులు పరిశీలించి రైతులకు అందించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య, సహాయ కార్యదర్శి బాలు, రైతులు వెంకట నారాయణ, చిన్న కొండయ్య, పెద్ద కొండయ్య, బాల లక్ష్మన్న, గుర్రప్ప, పెద్దిరాజు పాల్గొన్నారు.

## సచివాలయ అధికారులతో

# కౌన్సిలర్ సమావేశం



**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 30 వార్డ్ భగత్ సింగ్ నగర్ లో ఉన్న సచివాలయంలో కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున సచివాల అధికారులతో మంగళవారం సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన నూతనంగా బాధ్యతలు చేపట్టిన సెక్రెటరీ తో పరిచయం చేసుకున్నారు. అనంతరం వార్డ్ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, అమలవుతున్న సంక్షేమ పథకాలపై చర్చించారు. నిరంతనం వార్డు పర్యవేక్షణ లో అధికారుల నిమగ్నమై ఉండాలని సూచించారు.అలాగే జరగబోయే వార్డు సభ ముఖ్య ఉద్దేశాన్ని చర్చించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గల గలలోఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ





**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** పద్మ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఇన్చార్జి ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ సూచన మేరకు గుమ్మగట్ట మండలం గలగల గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు గుమ్మగట్ట మండల ఇన్చార్జి సతీష్ మాదిగ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ ఎమ్మార్పీఎస్సీనియర్ నాయకులు గోవింద్ మాదిగ రాయదుర్గం స్టీల్ ప్లాంట్ సాధన సమితి అధ్యక్షులు నాదల్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగలి నాయకత్వంలో 30 సంవత్సరాలుగా అనేక పోరాటాలు ద్వారా ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ సాధించుకోవడం జరిగింది అదేవిధంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటం గురించి ఎమ్మార్పీఎస్ చరిత్ర గురించి వచ్చిన రిజర్వేషన్ ఫలాలు జాతి అనుభవించాలంటే ప్రతి ఒక్కరూ పిల్లలను చదివించాలి చైతన్యవంతులుగా తీర్చిదిద్దు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ భవిష్యత్తులో తీసుకునే నిర్ణయాలకు మనమందరం కట్టుబడి ఉండాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు గలగల శ్రీను మాదిగ. తాలూకా ఉపాధ్యక్షులు హనుమంతు మాదిగ. ఎమ్మెస్ ఎఫ్ నాయకులు రాము మాదిగ గుమ్మఘట్ట. మండలం అధ్యక్షులు రాజు ,మాదిగ మారెన్న మాదిగ మండల ఉపాధ్యక్షులు వన్నూరు స్వామి, మాదిగ హిరేహాల్ మండల అధ్యక్షులు తమ్మేపల్లి మల్లేష్ ,మాదిగ డి హిరే హాల్ మండల నాయకులు నందీష్,సురేష్, ఎమ్మార్పీఎస్ రాయదుర్గం సోషల్ మీడియా నాయకులు భీమరాజు ,గలగల రవి, రాయదుర్గం యువసేన నాయకులు సవారప్ప మాదిగ గ్రామ నాయకులు మంజునాథ్, వీరభద్ర, గొల్లపల్లి రాజు,గ్రామ పెద్దలు గ్రామ పెద్దలు యువకులు మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ప్రతిభ సాధించిన అధ్యాపకుడు ఏ.టి. రవి



**హిందూపురం మేజర్ న్యూస్:** యూనివర్సిటీలలో అధ్యాపక పోస్టులకు, పీహెచ్డీ ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహించే యూజీసీ నెట్-2025 పరీక్షలో స్థానిక పట్టణానికి పట్టణంలోని బాలాజీ కళాశాలకు చెందిన సీనియర్ అధ్యాపకుడు ఏ.టి.రవి మేనేజ్మెంట్ విభాగం లో 86 శాతం తో రికార్డు స్థాయి ఉతీర్ణత సాధించారు. ఈ సందర్భంగా హిందూపురం వాసులు అయినా రవి ఇలాంటి జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభను సాధించినందుకు పలువురు ఉపాధ్యాయులు, నాయకులు, ప్రజా ప్రతినిధి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యాపకుడు మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుండి పట్టు వదలకుండా ఆత్మవిశ్వాసం తో ప్రిపేర్ అవ్వడం వల్ల ఈ విజయం సాధ్యం అయ్యింది అని తెలియజేశారు. అధ్యాపకున్ని అభినందిస్తూ ప్రముఖులు- బలిజ సంగం అధ్యక్షులు రాయల్ గోపాల్, బాలాజీ కళాశాల ప్రిన్సిపాల్ వీర బద్రప్ప , బాల యేసు ప్రిన్సిపాల్ బలరామి రెడ్డి, సప్తగిరి కళాశాల ఎంబీఏ ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి , అధ్యాపక భృందం శుభాకాంక్షలు తెలియజేసారు.

## డిపివోను దూషించిన జేసీ ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

**- జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ నాయకుల వినతి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) నాగరాజు నాయుడు ఈనెల 17న పరుష పదజాలంతో దూషించిన తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్, సచివాలయాల సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్లో ఇన్ చార్జ్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు మంగళవారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ జిల్లాస్థాయి అధికారిపై బాధ్యత గల ప్రజాప్రతినిధి చేసిన దూషణలు ... చాలా అవమానకరంగా ఉన్నాయని, ఇలాంటి దూషణలు మరోసారి జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, వివిధ మండలాల ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు హిదయతుల్లా, అశోక్ బాబు, ప్రవీణ్ కుమార్, వర్ల శంకర్, మహమ్మద్ రఫీ, సర్దార్ వలి, డిపిఓ ఆఫీస్ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

## అనంతపురంలో విషాదం..

**నాలుగు లక్షలు అప్పు తీర్చలేక యువకుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం.**

**భార్య 9 నెలలు నిండు గర్భవతి.**

**60 శాతం శరీరం కాలిపోవడంతో**

**కొస ప్రాణంతో కొట్టుమిట్టాడుతున్న బాధితుడు**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని భవాని నగర్ లో తన స్నేహితుడి ఇంటిలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు, చియ్యేడుకు చెందిన హేమంత్ కుమార్.(29) 60% కాలిపోయిన హేమంత్ కుమార్ ని చుట్టుపక్కల వాళ్ళు చూసి అనంతపురం ఆసుపత్రికి తరలించారు .స్థానికంగా ఉన్న అవుట్ పోస్ట్ పోలీసులు విచారణ చేశారు. తనకు నాలుగు లక్షల అప్పులు ఉన్నాయని అప్పు, తీర్చలేక తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు వారికి తెలియజేశారు . సంబంధిత పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ కొనసాగించారు.




## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

**- పోస్టర్లు విడుదల చేసిన మండల విద్యాధికారి నాగరాజు**

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** మధ్యలో చదువు మానేసిన, పదో తరగతి, ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఏపీ సార్వత్రిక విద్యాపీఠం(ఓపెన్ స్కూల్) విధానంలో అడ్మిషన్ పొంది మళ్లీ చదువుకోవచ్చని మండల విద్యాధికారి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మండల విద్యాధికారి కార్యాలయంలో ఉపాధ్యాయులతో కలిసి పోస్టర్లు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ చదువు మళ్ళీ కొనసాగిద్దాం.. బంగారు భవితను నిర్మించుకుందాం అంటూ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మక నిర్వహిస్తుందని అన్నారు. 10వ తరగతి, ఇంటర్ ఫెయిల్, మధ్యలో నిలిచిపోయిన లేదా రెగ్యులర్గా పరీక్ష రాసి ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా ఓపెన్ స్కూల్ అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. అలాగే ఏదైనా సబ్జెక్టులో ఫెయిల్ అయినా ఓపెన్ స్కూల్ ద్వారా పరీక్షలు రాసి పాసై రెగ్యులర్ వారి మాదిరిగా సర్టిఫికెట్ పొందవచ్చని తెలియజేశారు. ఈనెల 30వ తారీకు లోపు గ్రామ వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, మండల విద్యాధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సీఐ జన్మదిన వేడుకలు



**పామిడి, మేజర్ న్యూస్ :** స్థానిక పోలీసు స్టేషన్లో బుధవారం పామిడి సీఐ వీ యగంధర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా, ప్రజా సంఘాలు, యువకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి పండ్లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో సీఐ సేవలను కొనియాడారు. అసాంఘిక కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు ఉక్కుపాదం మోపడం అభినందించారు. మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ, ప్రజా సంఘాల నా యకులు తదితరులు పాల్గొన్నారు.



## అసాంఘిక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించండి

**నవోదయం 2.0 కార్యక్రమం పురోగతిపై సమీక్షించిన డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య**

**కదిరి, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య,శ్రీ సత్య సాయి జిల్లా డిస్టిక్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి గోవింద నాయక్, టాస్క్ ఫోర్స్ ఏఈఎస్ నరసింహులు మంగళవారం కదిరి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కదిరి ఎక్సైజ్ సి ఐ జి రామ్మోహన్ తో నవోదయం 2.0 కార్యక్రమం పురోగతిపై సమీక్షించారు.సమీక్షలో భాగంగా నవోదయం 2.0 కార్యక్రమంలో నాటు సారా యి తయారీ దారుల పైన నమోదైన కేసులు వివరాలు, బైండోవర్ కేసుల వివరాలు సీఐ రామ్మోహన్ ని అడిగి తెలుసుకున్నారు.

కదిరి స్టేషన్ పరిధిలో నాటు సారాయి తయారీ, విక్రయాలు, రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలు వంటివి కట్టడి చేయాలని దానికి మార్గదర్శకాలు రూపొందించుకొని పోలీస్ ఎక్సైజ్, రెవెన్యూ పంచాయతీ రాజ్ శాఖ, అటవీ శాఖ వంటి శాఖల సహాయంతో తయారీ దారులపై ఉక్కు పాదం మోపాలన్నారు. జూలై 31వ తారీకు లోపల కదిరి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలు నాటుసారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. ఇందులో భాగంగా మండల లెవెల్ కమిటీ మరియు విలేజ్ లెవెల్ కమిటీ యొక్క సమీక్షలతో నాటు సారా రహిత గ్రామంగా డిక్లరేషన్ ఇవ్వాలని సూచించారు. అలాగే పాత కేసులలోని ముద్దాయిలపై గట్టిగా ఉంచాలని ఆదేశించారు.

పెండింగ్ అరెస్టులపై దృష్టి సారించి అరె స్టులు పూర్తి చేయాలన్నారు. మద్యం దుకాణాలను లైసెన్స్ కలిగిన వాళ్ళు నియమ నిబంధనలు పాటించాలని, సమయపాలన పాటించాలని, ఉదయం 10 నుండి రాత్రి 10 వరకు మాత్రమే విక్రయాలు చేయాలని , కల్తీ మద్యం విక్రయాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత రైతులకు న్యాయం చేస్తాం
### పరిటాల శ్రీరామ్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** బెంగళూరు – విజయ వాడ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కారణంగా విలువైన భూములు, జీవనోపాధి కోల్పో యిన దళిత రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తానని భాదిత రైతులకు పరిటాల శ్రీరామ్ హామీ ఇచ్చారు. బెంగళూరు విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కారణంగా తమ జీవనాధారమైన, విలువైన భూములను కోల్పోవడం జరిగిం దని, తద్వారా తాము జీవనోపాధి కోల్పో వాల్సి వస్తుందని, రహదారి నిర్మాణానికి సేకరించిన తమ భూములకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం తక్కువగా ఉందని, తద్వారా తమ భవిష్యత్తు అంధకా రంలో పడే ప్రమాదం ఉందని ఎనుములవారిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన దళిత రైతులు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకొని వచ్చారు, సాగు భూములు కోల్పోతున్న దళిత రైతుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చి వారికి న్యాయమైన పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని పరిటాల శ్రీరామ్ ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మె తాత్కాలిక విరమణ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా మున్సి పల్ పారిశుద్య, ఇంజనీరింగ్ కార్మీకులు చేపట్టిన నిరవధిక సమ్మెను తాత్కాలికంగా విరమించినట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున మంగళవారం తెలిపారు. ఇంజనీరింగ్, పారిశుద్య కార్మికులు పోరాటం వల్ల ప్రభుత్వం స్పందించి ఇంజనీరింగ్ కార్మీకుల వేతనం రూ.3,500 పెంచు తున్నట్లు ప్రకటిస్తూ, జీఓ విడుదల చేసిందన్నారు. అయితే ఈ వేతన పెంపు పట్ల కార్మీకులు సంతృప్తిగా లేరని తెలియజేశారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప జేయడంలో సానుకూలంగా ఉందని, సమ్మె కాలపు వేతనాన్ని అందిస్తామని ప్రకటించిందన్నారు. అయితే సీడీఎంఏ అందుబాటులోకి వచ్చిన తరువాత పై రెండిటిని ప్రకటిస్తున్నట్లు ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. అయితే ఇంజ నీరింగ్ కార్మీకులకు జీఓ నంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరుతూ ఆగస్టు నెలలో దశల వారి పోరాటాలని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మాన సభ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల నందు పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడంతో మంగళవారం సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన ఉపాధ్యాయులు కె లక్ష్మీపతి అధ్యక్షతన పాఠశాల కమిటీ చైర్మన్ ఎస్పీ రఫీ, కమిటీ మెంబర్ సి.ఎం. సురేష్ పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పి.వి. వరప్రసాద్ బి. బ్రహ్మానందరెడ్డి మరియు వై. తిరుమలరెడ్డి ఉపాధ్యాయులకు తోటి ఉపాధ్యాయులు ఎస్ఎంసి సభ్యులు, గ్రామ పెద్దలు, పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్... నూతన మండల కమిటీ ఎంపిక




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజ కవర్గ వ్యాప్తంగా నెలకొన్న విద్యా రంగ సమస్యల పరిష్కారానికి నూతన మండల కమిటీ నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేయాలని ఏఐఎస్ఎ జిల్లా అధ్యక్షులు శివకుమార్, నియోజకవర్గ కన్వీనర్ భీమేష్ సూచించారు. మంగళవారం స్థానిక ఎస్సీ వసతి గృహంలో నియోజకవర్గ కన్వీనర్ భీమేష్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను పూర్తిగా నాశనం చేస్తున్నట్లు విమర్శించారు. ఇందులో భాగంగానే విద్యా వ్యతిరేక విధానాలను ప్రోత్సహిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడానికి ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ కంకణం కట్టుకొని ఉద్యమాలను ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఏఐఎస్ఎ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా హరి నాయక్, ప్రధాన కార్యదర్శిగా వినయ్, ఉపాధ్యక్షులుగా మంజునాథ్, సహాయ కార్యదర్శులు ప్రదీప్, ఈశ్వర్ కమిటీ సభ్యులుగా సురేష్, సాయి, వంశీ, ఎర్రి స్వామి, చరణ్ తదితరులను ఎన్నుకున్నారు. కమిటీలో అవకాశం కల్పించినందుకు విద్యార్థి నాయకులకు మండల కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

## కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలం



రాయదుర్గం, మేజర్ న్యూస్:రాయదుర్గం ఎక్సైజ్ శాఖ పరిధిలో అక్రమంగా మద్యం తరలిస్తూ , వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను నేడు వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ ఎస్. మహేష్ కుమార్ మంగళవారం తెలిపారు. మొత్తం 22 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వేలం వేస్తామని తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక ఎక్సైజ్ శాఖ స్టేషన్ ముందు జరిగే ఈ వేలం లో పాల్గొనే వారు రూ.2 వేలు ధరావతు చెల్లించి వేలం లో పాల్గొనాలన్నారు. మిగిలిన విషయాలకు స్టేషన్లోని ఎస్ఐల ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడండి - వ్యవసాయ అధికారి డి జగదీష్




**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రైతులు తమ భూములను భూసార పరీక్షలకు ఆధారంగా ఎరువులను వాడాలని వ్యవసాయ అధికారి డి జగదీష్ రైతులకు సూచించారు. కనేకల్ మండలం గనిగేర, బెనేకల్ గ్రామాలలో వ్యవసాయ అధికారి జగదీష్ ఆధ్వర్యంలో రైతులకు యాజమాన్య పద్ధతుల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లా వనరుల కేంద్రం నుండి వ్యవసాయ అధికారి లక్ష్మీ నరసింహులు రైతులకు పలు యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేయడం జరిగింది. ఏవో జగదీష్ మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడం జరిగినది. ఈ సీజన్లో రైతులు తీసుకొనవలసినటువంటి జాగ్రత్తలు మరియు వివిధ పంటలలో వ్యాపించు తెగుళ్ల మరియు చీడపీడల యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు తెలియజేశారు. అదేవిధంగా ఈ సీజన్ల వేరుసెనగ వేసే ప్రతి రైతు కూడా అంతర పంటలుగా కంది, ఆముదం తప్పకుండా వేసుకోవాలని రైతులకు సూచించారు. దాని వల్ల చీడ పీడలు ఆశించడం తగ్గి రైతులకు పెట్టుబడి తగ్గి, ఆదాయం పొందవచ్చని రైతులకు సూచించడం జరిగినది. ప్రతి రైతు కూడా మట్టి నమూనా పరీక్షలు చేసుకోవాల్సిందిగా కోరడం జరిగినది. భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు వేసుకుంటే ఫలితాలు బాగుంటాయని తెలియజేశారు. అదేవిధంగా ఆధునిక పద్ధతులతో రైతులు మంచి దిగుబడి పొందవచ్చని, సాగులో మెలకువలు పాటిస్తే సమయం, శ్రమ, డబ్బు, ఆదా చేసుకోవచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వద్దు బ్రో
### విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** ఈ రోజు అనంతపురం జిల్లా ఈగల్ సెల్ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి ఉమెన్స్ జూనియర్ కళాశాలలో గంజా మరియు డ్రగ్స్ ప్రమాదాల నుండి రక్షణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అనంతపురము ఈగల్ సెల్ నుండి ఆర్ ఎస్ ఐ హనుమంతు ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు వివరంగా మాట్లాడుతూ, యువతలోకి డ్రగ్స్, గంజా ప్రవేశించే మార్గాలు, వాటి కారణంగా విద్య, ఆరోగ్యం, కుటుంబ జీవనంలో వచ్చే సమస్యలను వివరించారు. ఎన్ డి పి ఎస్, చట్టం ప్రకారం గంజా, డ్రగ్స్ వినియోగం, నిల్వ చేయడం, వ్యాపారం చేయడం నేరం అవుతుందని, దానికి ఎదురయ్యే శిక్షలను విద్యార్థులకు వివరించారు. ఈగల్ సెల్ ఆధ్వర్యంలో జిల్లాలో "సేఫ్ క్యాంపస్ జోన్" కార్యక్రమం అమలు అవుతూ, డ్రగ్స్ రవాణాకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండి, డ్రగ్స్ గురించి తెలిసిన సమాచారం వెంటనే 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఇవ్వాలని కోరారు.
డ్రగ్స్, గంజాతో భవిష్యత్తు నాశనం అవుతుందని, "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని ప్రతి విద్యార్థి పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఐ జి పి ఈగల్ సెల్, రవికృష్ణ ,అనంతపురం జిల్లా జగదీష్, ఆదేశాల మేరకు నిర్వహించబడింది. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల నుంచి వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, డ్రగ్స్ నుండి దూరంగా ఉండటమే కాకుండా ఇతరులను కూడా దూరంగా ఉంచే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.



## టీడీపీ కార్యకర్తకు రామలింగారెడ్డి ఆర్థిక సహాయం

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో మరణించిన నిరుపేద టీడీపీ కార్యకర్త బండారు కుల్లాయప్ప దహన సంస్కరణ ఖర్చులకు రూ10,000 లను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి మంగళవారం ఆర్థిక సాయం అందించారు. బుక్కరాయసముద్రం మండలం రేకులకుంట గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త బండారు కుల్లాయప్ప (20) రోడ్డు ప్రమాదంలో మరణించారు. బండారు కుల్లాయప్ప తండ్రి కూడా ఆరోగ్యం సరిగా లేక చికిత్స పొందుతు విశ్రాంతి తీసుకుంటున్నారు. బండారు కుళాయిప్ప కూలికి వెళ్లి తెచ్చిన డబ్బుతోనే వారి కుటుంబం జీవనం సాగిస్తున్నారు. వారి ఆర్థిక పరిస్థితి చూసి మానవతాదృక్పథంతో బండారు కుల్లాయప్ప పార్థివాదేహా నికి నివాళులు అర్పించి , వారి అంత్యక్రియ ఖర్చుల నిమ్మితం వారి కుటుంబసభ్యులకు రామలింగారెడ్డి ఆర్థిక సాయం అందించారు. టీడీపీ కేంద్రకార్యాలయం మంగళగిరి పార్టీ ఆఫీస్ కీ కాల్ చేసి రోడ్డు ప్రమాదంలో మరణించిన బండారు కుల్లాయప్ప పరిస్థితి తెలియజేసి, టీడీపీ పార్టీ తరపున రావాల్సిన భీమా రూ.500000 వచ్చేలా చూస్తానని, మీకు కుటుంబసభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటాను అని భరోసా కల్పించారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## శ్రీ సిద్దేశ్వరుని హుండీ లెక్కింపు



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని హేమావతి గ్రామం శైవ క్షేత్రంగా ప్రసిద్ధిగాం చిన శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయం నందు మంగళవారం ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్, దేవాదాయ కార్యనిర్వహ ణాధి కారి బి నరసింహారాజు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ శాశ్వత హుండీ లెక్కింపు ద్వారా 376,532/- రూపాయలు దేవాలయ హుండీ ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఉప కమిషనర్ జూనియర్ అసిస్టెంట్ మహేష్, పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిప్పజ్జ, రామచంద్రప్ప, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## పంటల బీమా ప్రీమియం చెల్లించండి

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్ :** పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు మండల పరిధిలోని తిమ్మాపురం మరియు నక్కన దొడ్డి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారిని డి లీనా వసుంధర ఆధ్వర్యంలో రైతులతో సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, యంత్ర పరికరాల సబ్సిడీ గురించి అవగాహన కల్పించడం జరిగినది. అనంతరం రైతు హనుమప్ప ఆముదం పొలాలను పరిశీలించడం జరిగింది. వేరుశెనగ పొలాలను పరిశీలించి, సూక్ష్మ పోషకాలు మరియు జింక్, ఐరన్ లోపం ఉంది కనుక దీనిని నివారణకు జింక్ రెండు గ్రాముల 25 లీటర్ నీటికి ఫార్ములా నాలుగు, రెండు గ్రాముల / ఒకటి నాలుగు నీటికి కలిపి పిచికారి చేయాలని, వాతావరణ ఆధారిత భీమా మరియు దిగుబడి ఆధారిత భీమా గడువును జూలై 31 వరకు ప్రభుత్వం పెంచడం అయ్యిందని, కావున రైతులు సంబంధిత బ్యాంకు మరియు కామన్ సర్వీస్ సెంటర్ కి వెళ్లి రైతులు ప్రీమియం చెల్లించుకుని, భూమి మీద తీసిన పంటకు మాత్రమే రైతులు ప్రీమియం చెల్లించుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఏఈఓ శివరాజ్, ఎంపీఈవో నాగరాజు, రైతులు వెంకటేష్, జగన్, రామంజి, మారుతి, స్వర్ణ, సునీత, సురేష్, విఎస్ఏ తదితరులు పాల్గొన్నారు.

## జక్కంపూడి రాజా అరెస్టును ఖండిస్తున్నాం - గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులు అబ్దుల్ బాసిద్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** జక్కంపూడి రాజా అరెస్టును ఖండిస్తున్నామని గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులు అబ్దుల్ బాసిద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమండ్రిలో ఆంధ్ర పేపర్ మిల్లు కార్మికుల వేతన సవరణ, చట్టపరంగా న్యాయపరంగా అందాల్సిన సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేస్తూ పేపర్ మిల్ కార్మికుల పక్షాన గత పది రోజులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా రాజమండ్రిలో పోరాటం చేస్తున్నాడు. అయితే ఆంధ్ర పేపర్ మిల్లు యాజమాన్యం మరియు కూటమి ప్రభుత్వం స్పందించక పోవడంతో రాజమహేంద్రవరంలోని కృష్ణ సాయి కళ్యాణమం డపం వద్ద ఆమరణ దీక్షకు జక్కంపూడి రాజా సిద్ధమవుతున్న సందర్భం గా కూటమి ప్రభుత్వం దాదాపుగా 150 మంది పోలీసులను అర్ధరాత్రి 2:30 గంటల సమయంలో రాజమహేంద్రవరంలోని తమ నివాసం వద్దకు పోలీసులను పంపించి బలవంతంగా జక్కంపూడి రాజాని హౌస్ అరెస్ట్ చేసి దీక్షను భగ్నం చేయడాన్ని ఖండిస్తున్నామని అబ్దుల్ బాసిద్ అన్నారు.

## పిల్లలతో సాయంత్రం సమయంలో సరదాగా వాలీబాల్,క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



**మడకశిర మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో.. మంగ ళవారం సాయంత్రం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. సరదాగా పిల్లలతో క్రికెట్ ఆడారు.. అనంతరం ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించారు. ఇదే సమయంలో అక్కడున్న వాకర్స్ ఫుట్బాల్ క్రికెట్ క్రీడాకారులు... సాయంత్రం సమయంలో గ్రౌండ్లో లైట్లు ఉంటే మరికొద్ది కాసేపు ఆడుకోవడానికి వాకింగ్ చేయడానికి ఇబ్బంది ఉండదని అడిగగా .తక్షణమే వీలైనంత త్వరగా కళాశాల మైదానంలో లైట్లు వేయమని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. ఎమ్మెల్యే తో పాటు కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర, మడకశిర గ్రామీణ కన్వీనర్ కళ్ళుమర్రి నాగరాజు, వాకర్స్ టీచర్స్,క్రీడాకారులు నవీద్, వెంకి ,ఇర్ఫాన్, మోషి జూనియర్ కళాశాల మైదానాన్ని అభివృద్ధితో పాటు ప్రహరీ కూడా నిర్మించాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుతో చర్చించారు.

## ఈ చలాన్ పేరుతో వస్తున్న నకిలీ apk ఫైల్‌తో జాగ్రత్తగా ఉండండి

### ఈ చలాన్ పేరుతో వచ్చే లింక్స్ తొందరపడి క్లిక్ చేయకండి

### జిల్లా ఎస్పీ.జగదీష్ .



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఈ చలాన్ పేరుతో వచ్చే సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీజగదీష్. ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ చలాన్ పేరుతో వచ్చే లింక్స్ తొందరపడి క్లిక్ చేయొద్దని సూచించారు. వివిధ సామాజిక మాధ్యమాల్లో RTO Traffic Challan.apkఅనే పేరుతో వైరల్ అవుతోందన్నారు. ఈ లింక్‌ను క్లిక్ చేసి డౌన్‌లోడ్ చేసుకునే వారి ఫోన్‌లో రహస్య సమాచారాన్ని సైబర్ నేరగాళ్లు చోరీ చేసే ప్రమాదం ఉందన్నారు. ఇదివరకు పిఎం కిసాన్ యోజన, ఎస్బీఐ క్రెడిట్ కార్డులు, రివార్డులు, కెవైసి అప్డేట్ పేర్లతో సైబర్ మోసాలకు పాల్పడే నేరగాళ్లు నూతన ఎత్తుగడకు పథకం వేసి ట్రాఫిక్ చలానా పేరుతో ప్రజలను లూటీ చేసేందుకు సిద్ధమయ్యారనే గుర్తించుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఈ చలాన్ పేరున నేరం ఇలా, ముందుగా apk ఫైల్ను పంపుతారు. నమ్మదగిన వాట్సాప్ గ్రూపులలో షేర్ చేస్తారు. ఆ గ్రూపులో ఉన్న సభ్యులు దానిని నమ్మి ఆలోచించకుండా apk ఫైల్ను క్లిక్ చేసి ఇన్స్టాల్ చేస్తారు. వెంటనే ...మీ అనుమతి లేకుండా క్రెడిట్ కార్డు నుంచి ఆన్లైన్లో కొనుగోళ్లు జరిగినట్లు మెసేజ్లు వస్తాయి. apk ఫైల్ను మీరు ఇన్స్టాల్ చేస్తే, అది మీ SMSలను యాక్సెస్ చేయగలదు(OTPలను తెలుసుకోవచ్చు). మీ బ్యాంక్ అకౌంట్, క్రెడిట్ కార్డు వివరాలను తెలుసుకోవచ్చు. మీ ఫోన్ను ఓ రిమోట్ మాదిరి సైబర్ నేరగాళ్లు నియంత్రించగలరు. గుర్తు తెలియని, అనధికార లింక్లను క్లిక్ చేయకండి. apk ఫైల్స్ డౌన్లోడ్ చేయకండి. Whats App గ్రూపుల్లో షేర్ చేస్తే వచ్చే మెసేజ్లను గుడ్డిగా నమ్మకండి. నేరగాళ్లు వాటిని అధికారికంగా ఉన్నట్లే మాయ చేసి వాటిని అలా పెడతారు. యాప్స్ ఎల్లప్పుడు గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచే డౌన్లోడ్ చేయండి. OTP అలర్ట్స్ ఎనేబుల్ చేసుకోండి. ఏవైనా మీ అనుమతి లేకుండా లావాదేవీలు జరిగినట్లు అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే కార్డును బ్లాక్ చేయండి. సైబర్ నేరాల పట్ల ఫిర్యాదు చేయడానికి వెంటనే 1930 కి కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in ద్వారా తెలియజేయాలని జిల్లా ఎస్పీవిజ్ఞప్తి చేశారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి.. నిరుపేదలకు వరమిది

### వైద్యం కోసం ఖర్చు చేసిన పేదలకు ఆర్థికంగా ఆదుకుంటున్న పథకం

### రాష్ట్రంలోనే గుంతకల్లుకు అత్యధికంగా నిధులు విడుదల చేయించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

### నియోజకవర్గానికి సహాయ నిధి కింద ఇప్పటివరకు రెండు కోట్లు నిధులు విడుదల

### ఎన్నడూ లేని విధంగా సహాయ నిధి కింద అధిక సంఖ్యలో లబ్ధి పొందడంతో ప్రజలు హర్షం

### సహాయ నిధి పథకానికి దరఖాస్తు చేసుకోండి అర్హత ఉంటే మంజూరు చేయిస్తాం

### నియోజకవర్గ ప్రజల సమస్యలు తీర్చడం కోసం నిరంతర కృషి చేస్తా అంటున్న ఎమ్మెల్యే జయరాం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** నిత్యం వివిధ రూపాలలో ఎన్నో ప్రమాదాలు జరగడంతో ఎంతోమంది ఆసుపత్రి పాలవుతున్నారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో వందల సంఖ్యలో ఆసుపత్రిలో చేరి వైద్య ఖర్చులకోసం ఎన్నో అవస్థలు పడుతూ బంగారం తాకట్టు పెడుతూ వైద్యం చేయిస్తున్నారు. అలాంటి నిరుపేదలకు ఆర్థికంగా ఆదుకొని చేయూత అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని ప్రారంభించింది. దీంతో ఈ పథకం ఎంతోమంది పేదలకు వరంలా మారిందని చెప్పవచ్చు.

**రాష్ట్రంలోనే గుంతకల్లుకు అధిక మొత్తంలో నిధులు విడుదల :** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా ఎంతో మంది పేదలు లబ్ధి పొందడంతో కూటమి ప్రభుత్వానికి ఈ పథకం ద్వారా ఎంతో మంచి పేరు వచ్చిందని చెప్పవచ్చు. ప్రభుత్వం ఏర్పడినప్పుడు నియోజకవర్గంలో అనేకమంది ఈ పథకంకు దరఖాస్తు చేసుకోవడంతో విడతలవారీగా దాదాపు ఇప్పటివరకు రెండు కోట్ల రూపాయలు విడుదల అయింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో నియోజకవర్గ మొత్తం మీద ఈ పథకం కింద 16 విడతలలో 221 మంది లబ్ధిదారులకుగాను రూ.1,91,71,943 అంటే దాదాపు రెండు కోట్ల రూపాయలు విడుదల అయ్యాయని చెప్పవచ్చు. ఇంకా ఎవరైనా ఈ పథకానికి సంబంధించి అర్హులైన వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని అర్హత కలిగిన అందరికీ తప్పకుండా ఈ పథకం వర్తిస్తుందని ఎమ్మెల్యే కోరుతున్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యమని, ప్రజల సమస్యలు తీర్చడమే ధ్యేయంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చెబుతున్నారు.



**ప్రభుత్వానికి రుణపడి ఉంటాం - ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, 12వ వార్డ్ టిడిపి ఇన్చార్జ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర యాదవ ఫెడరేషన్ సంక్షేమ డైరెక్టర్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నా కంటి ఆపరేషన్ కోసం ఖర్చు అయిన డబ్బులు వచ్చాయి. అంతేకాకుండా నా వార్డులో ఉన్నటువంటి 16మందికి కూడా ఈ పథకం ద్వారా డబ్బులు వచ్చాయి. ప్రస్తుతం ఇప్పుడు కూడా కొందరికి దరఖాస్తు చేస్తున్నాము. మాకు సహాయం అందించిన ప్రభుత్వానికి మేము ఎల్లవేళలా రుణపడి ఉంటాం.

## ఎన్ఆర్ఐ ఇంటర్నేషనల్ జూనియర్ కళాశాలలో జాతీయ రహదారి భద్రతా కార్యక్రమం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సామాజిక బాధ్యత మరియు విద్యార్థుల అవగాహన పట్ల నిబద్ధతలో భాగంగా ఎన్నారై ఇంటర్నేషనల్ జూనియర్ కళాశాల క్యాంపస్‌లో జాతీయ రహదారి భద్రతా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, ట్రాఫిక్ నియమాలు, సురక్షితమైన డ్రైవింగ్ యొక్క ప్రాముఖ్యత మరియు బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తన గురించి యువతకు అవగాహన కల్పించారు. కార్యక్రమాని కి విశిష్ట ముఖ్య అతిథులుగా సునీల్, ప్రాంతీయ రవాణా అధికారి ,ఎన్నారై విద్యా సంస్థల చైర్మన్ శ్రీ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి హాజరు అయ్యారు.ఈ కార్యక్రమంలో ఇంటరాక్టివ్ సెషన్‌లు, భద్రతా ప్రదర్శనలు మరియు అవగాహన కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు చురుగ్గా పాల్గొని, బాధ్యతాయుతమైన రోడ్డు వినియోగదారులుగా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌టీఓ సునీల్ మాట్లాడుతూ.. యువతే మన దేశ భవిష్యత్తు అని, బాధ్యతాయుతమైన పౌరులను నిర్మించేందుకు చిన్నవయస్సులోనే రోడ్డు భద్రతపై అవగాహన ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్ఆర్ఐలో విద్య పుస్తకాలకు మించినదని



మేము నమ్ముతున్నాము. ఇటువంటి కార్యక్రమాలు మా విద్యార్థులలో పౌర స్పృహ, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ దివ్యా రెడ్డి, ఎం. డి వెన్నపూస చంటి రెడ్డి, అనూష, డైరెక్టర్ శైలజ, నవీన, ప్రిన్సిపాళ్ళు అంబికా రెడ్డి, హర్షవర్ధిని, అపర్ణ, విద్యారెడ్డి,ప్రశాంత్ నాయక్, వైస్ ప్రిన్సిపాళ్ళు కవిత,ప్రశాంతి, మల్లికా, సుష్మిన్, సిబ్బంది పాల్గొన్నారు.

## రూరల్ పోలీస్ స్టేషన్లో హెల్త్ క్యాంప్



**తాడిపత్రి,మేజర్ న్యూస్ :** తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్లో రెండవ రోజు మంగళవారం ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, మరియు రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది హెల్త్ చెకప్ చేయించుకోవడం జరిగిందని సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

## బాధితులకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హంపాపురం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం మంగళవారం ఎమ్మెల్యే సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈసందర్భంగా ఎస్సీ కాలనీలో పక్కిరప్ప, ఉమాదేవి అనే దంపతులు ఇద్దరు చనిపోగా, 9వ తరగతి, ఇంటర్ చదువుతున్న వారి ఇద్దరు పిల్లలు తాతయ్య, నానమ్మ సంరక్షణలో ఉండగా వారి నివాసానికి వెళ్లి తక్షణ సహాయం క్రింద రూ. 20వేలు ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు భవిష్యత్ లో సొంత ఖర్చులతో ఇద్దరు పిల్లలను చదివిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బిజెపి పాలన

### - జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకండ్ల రాజేష్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని రెండవ రోడ్డు, ఐదవ రోడ్డుకు చెందిన లక్కే శంకర్, ఎల్ జయ ఆధ్వర్యంలో వందమంది బిజెపి పార్టీలో చేరారు. వారికి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా ఆయన బిజెపి బలోపేతానికి, ప్రధాని మోడీ ప్రవేశపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీలో చేరిన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పామిశెట్టి నాగరాజు, జిల్లా కార్యదర్శి డాక్టర్ నాగేంద్ర పోగుల , జిల్లా ట్రెజరి అయ్యన్న, మహిళా మోర్చా నాయకురాలు కృష్ణవేణి , బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమేశ్ నగర్లో పారిశుధ్య చర్యలు



**కదిరి రూరల్, మేజర్ న్యూస్:** కదిరి రూరల్ మండలంలోని కదిరి కుంట్లపల్లి గ్రామ పంచాయతీలోని సోమేశ్ నగర్ నందు మంగళవారం కమిషనర్, డిపిఓ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించగా ఎంపీడీవో పొలప్పా ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. గ్రామంలో జరుగు తున్న శానిటేషన్ కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేయాలని పంచాయతీ కార్యదర్శి రామమోహన్‌కు ఆదేశించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి సోమేశ్ నగర్ లో వర్కర్లతో అక్కడ ఉన్న నీటి ట్యాంక్ పరిసరాలను శుభ్రం చేయించడం, పిచ్చి మొక్కలు తొలగింపచేశారు.

## సిపిఐ తాడిమర్రి మండల కన్వీనర్‌గా బికే లక్ష్మీనారాయణ ఏకగ్రీవ ఎన్నిక



**తాడిమర్రి. మేజర్ న్యూస్ :** తాడిమర్రి గ్రామానికి చెందిన బికే లక్ష్మీనారాయణసిపిఐ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా పార్టీ తెలిపింది. గతంలో కూడా సిపిఐ పార్టీ మండల కన్వీనర్ గా పని చేస్తూ మండల ప్రజల సాధక బాధకలను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ సిపిఐ పార్టీ తరఫున ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాల కోసం న్యాయం జరగని ప్రజల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ నియోజకవర్గ నాయకులఆదేశాల మేరకు మండల ప్రాంతంలో పలు కార్యక్రమాలు చేపడుతూ మంచి పేరు తెచ్చుకున్నందున మండలంలో సిపిఐ పార్టీకి సభ్యత్వం చేయడంలోనూ మంచి పనులు చేయడంలోనూ బికే లక్ష్మీనారాయణకు కు మంచి పేరు ఉంది అందుకోసం గాను నియోజకవర్గ నాయకులు మండల కేంద్రంలో విచారించి తాడిమర్రి మండల సిపిఐ పార్టీ మండల కన్వీనర్ పదవి లక్ష్మీనారాయణకే అప్పగిస్తే సిపిఐ పార్టీని మండలంలో అభివృద్ధి స్థానంలో నిలుపగలడని ఆలోచించి ఈ నిర్ణయం తీసుకుని ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీలో బికే లక్ష్మీనారాయణ మండల కన్వీనర్ గా మిగతా 9 మందిని కార్యదర్శులుగా కార్యవర్గ సభ్యులుగా సహాయ కార్యదర్శులుగా నూతన కమిటీని ఏర్పాటు చేశారు ఈ కమిటీలో కార్యదర్శిగా రామకృష్ణ సహాయ కార్యదర్శులుగా లక్ష్మీనారాయణ సన్న పెద్దన్న హరి రామకృష్ణ నాగేంద్ర జె ప్రకాష్ పోతలయ్య చౌడప్ప నాగభూషణ దాసు లను నియమిస్తూ తాడిమర్రి మండలంలో సిపిఐ పార్టీ అన్ని పార్టీలతో సమానంగా ఉండాలని అందరూ కలిసిమెలిసి పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని ప్రతి వారము ఒక మీటింగ్ ఏర్పాటు చేసుకొని సిపిఐ పార్టీ దిశా నిర్దేశాలను ప్రజలకు తెలియజేయాలని సిపిఐ ధర్మవరం డివిజన్ నాయకులు తెలిపారు.

# గంజాయి మత్తులోనే రాష్ట్రంలో అరాచకాలు

### మహిళలకు ఉచిత బస్ సర్వీస్ ను వెంటనే అమలు చేయాలి

### మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గ భవాని




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** యువత గంజాయి మత్తులో అరాచకాలు ఎక్కువయ్యాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే యువత పెడదారి పట్టకుండా గంజాయి నిర్మూలిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోం మంత్రి అనిత ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గ భవాని పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ హాల్లో ఏపీ మహిళా సమాఖ్య జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమల, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గ భవాని, అనంత జిల్లా కార్యదర్శి పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గ భవాని మాట్లాడుతూ.... ప్రస్తుతం గంజాయి ప్రత్యక్షంగా మన్యం ఏజెన్సీ ఏరియాలో గంజాయక్రమణ జరుగుతుందన్నారు. దానిని అరికట్టడానికి సరైన పోలీస్ సిబ్బంది లేక అక్కడ వెళ్లలేకపోతున్నారన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం దీని మీద ప్రత్యేక దృష్టి పెట్టడం లేదన్నారు. రాష్ట్రంలో మద్యం బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ప్రజాప్రతినిధుల సహాయంతో పనిచేస్తుందన్నారు. వెంటనే బెల్ట్ షాపులు ఎత్తివేయాలని లేనిపక్షంలో మహిళలంతా ఉద్యమిస్తామన్నారు. ఇటీవల కాలంలో మహిళలను ట్రాప్ చేసి వ్యభిచార గృహాల్లో సెక్స్ రాకెట్ విచ్చలవిడిగా జరుగుతోందన్నారు. పెద్దాపురంలో కేసులో నాలుగు రోజుల నుంచి పోలీసులు బాధితురాలు న్యాయం చేయకపోగా సెక్స్ రాకెట్ విషయంలో చర్యలు తీసుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ విషయంలో ప్రతి 18 నుంచి 50 సంవత్సరాల ప్రతి మహిళకు నెలకు వేయండి రూ 1,500 ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. కానీ ఇప్పటివరకు ఆ ప్రస్తావనే లేదన్నారు. కూటమి ప్రభుత్వం మానిఫెస్టోలో మేం అధికారంలోకొస్తే మహిళలకు ఉచిత బస్సు సర్వీస్ ను ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సర్వీసు అందిస్తామని చెప్తున్నారని కానీ సరియైన స్పష్టత లేదన్నారు చెప్పుకుంటున్నారన్నారు. మహిళలందరూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధివిధానాలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య నగర అధ్యక్ష కార్యదర్శులు యశోదమ్మ, జానకి, రాప్తాడు మహిళా కార్యదర్శి శారద, సింగనమల్ల కార్యదర్శి లక్ష్మీదేవి, కళ్యాణ్ దుర్గం కార్యదర్శి కవిత, రాయదుర్గం కార్యదర్శి హసీనా, గుంతకల్ కార్యదర్శి మమత, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మోసకారి : వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి





**పామిడి, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మోసకారి అని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డులో ఓ ఫంక్షన్ హాలులో బుధవారం బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చుక్కలూరు దిలీప్రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సూపర్ సిక్స్ పేరుతో ప్రజల్ని వంచించన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఏడాది కాలంగా సాగిన వంచన పాల నపై మండిపడ్డారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, పింఛన్లు 40శాతం మందికి కూడా అందడం లేదని ఆరోపించారు. నీకు రూ.15వేలు... రూ.15వేలు... రూ.18వేలు... రూ.18వేలు అంటూ మహిళలను దారుణంగా మోసం చేశారని నిప్పులు చెరిగారు. యువతకు ఉద్యోగాలు ఇస్తామని, ఇంతవరకూ నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పుడు స్కిల్ డెవలప్మెంట్ పెట్టేశామని చెబుతున్నారని విమర్శిం చారు. బాబు మోసాలను ప్రజలకు తెలియజేసేందుకు బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ పేరుతో వైసీపీ ప్రజల వద్దకు వెళ్తుందన్నారు. ఎన్నికల్లో చంద్రబాబు మోసాలను ప్రత్యేకంగా రూపొందించిన క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు తెలియజే స్తామన్నారు. ప్రభుత్వ వైఫల్యాలలను ఎత్తి చూపుతున్న వారిపై అక్రమ కేసులు పెట్టి వైసీపీ నేతలను వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. ఎలాంటి సంక్షేమ పథ కాలు సక్రమంగా అమలు చేయకుండా రూ. లక్షన్నర కోట్లు అప్పు చేసిన ఘనుడు చంద్రబాబు అన్నారు. సోషల్ మీడియాలో అందరూ చురుకుగా ఉంటూ ప్రభుత్వ వైఫల్యాలలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నారాయణరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కృష్ణ నాయక్, పట్టణ కన్వీ నర్ నగూరు ఈశ్వర్రెడ్డి, నాయకులు ఆర్సీ వెంకట్రామిరెడ్డి, నాగేశ్వర్రెడ్డి, ఆసీఫ్, రుక్మాణ్, ఖాసీం, శివయాదవ్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో వ్యక్తి అదృశ్యం

**కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్న నాలుగో పట్టణ సీఐ జగదీష్.**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. : కూడేరు మండలం అరవకూరు గ్రామాని కి చెందిన శివశంకర్(38) .అనంతపురం నగరంలోని నారాయణపురం వద్ద,తన భార్య ఇంటికి వచ్చి అదృశ్యమైనట్లు, భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు.

## రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై దాడులను అరికట్టాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై కులం పేరుతో దూషణలు, దాడులు, వేధింపులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు అక్కులప్ప డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యం ఎక్కడో ఒకచోట ఎస్సీ, ఎస్టీలపై కులవివక్ష, మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయని,కేసులు పెట్టిన బాధితులకు సరైన న్యాయం జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాడులు చేసిన వారికి రాజకీయ పార్టీల మద్దతు ఉండడంతో ఎస్సీ ,ఎస్టీలకు న్యాయం జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీల రక్షణ కోసం ఎమ్మార్పీఎస్ అండగా నిలబడి పోరాటం చేస్తుందని అక్కులప్ప పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులపై నిరసన కార్యక్రమం



హాజరైన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప, నాయకులు.



మడకశిర మేజర్ న్యూస్: ప్రభుత్వం ఏడాది పాలనలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం శూన్యమని వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరల కప్ప తెలిపారు. స్థానిక పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద మంగళవారం ఎంపీ మిథున్ రెడ్డి, వైఎస్ఆర్సిపి హిందూపురం పార్లమెంట్ ఇంచార్జ్ రమేష్ రెడ్డి అక్రమ అరెస్టుల పై వారు నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. తొలుతగా అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ రలక్కప్ప మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో వైఎస్ఆర్సిపి నాయకులపై అక్రమంగా కేసులు పెడుతూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో సంక్షేమాన్ని పక్కనపెట్టి కేవలం వైఎస్ఆర్సిపి నాయకుల పై కేసులు బనాయించడం, వారిని ఇబ్బంది చేయడం పైన మాత్రమే ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఇటువంటి అక్రమ కేసులకు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భయపడరని ఆయన తెలిపారు., ఈ కార్యక్రమంలో , లీగల్ సెల్ అధ్యక్షులు .గోవర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనందరంగారెడ్డి, వైయస్సార్సీపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మానిపల్లి నరసింహమూర్తి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి,, మడకశిర అర్బన్ రూరల్ కన్వీనర్లు రామిరెడ్డి, సతీష్, అమరాపురం మండల కన్వీనర్ త్రిలోకనాథ్, జిల్లా అనుబంధ కమిటీ సభ్యులు నియోజకవర్గం అనుబంధ కమిటీ సభ్యులు,, సర్పంచులు, మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు,టౌన్ కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, వార్డ్ ఇన్చార్జ్లు, మాజీ డీలర్లు, సోషల్ మీడియా కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.